ఔషధములు, హెయిర్ ఆయిల్సు, సిరాలు, స్నో వగైరాలకు
అన్ని రకాల గాజుసీసాలు ముఖ్యముగా తైలములకు
'పవ' సీసాలు
సరసమయిన ధరలకు దొరుకును.
ది జనరల్ యేజన్సీస్,
61, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, — బెంగుళూరు సిటీ.
Agents for:—SRI DURGA GLASS WORKS,
(Mysore State & Nizams Dominions)

Reg. No. 1118. విడిపత్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA. MADRAS. WEDNESDAY, 16-2-1944 No. 267

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్నా బజార్, పి. టి. మద్రాసు.

పార్దివాలాఅరెస్టుపరిణామం

పంజాబ్ పోలీసు అధికారులపై కోర్టుధిక్కారనేరం

లాహోర్, ఫిబ్రవరి 14: "హైకోర్టుకు, పంజాబ్, బొంబాయి, అడ్వకేట్-జనరల్ గారలకు వ్రాసిన పత్రమును నిర్మూలం చేయడానికి మీకేమి హక్కున్నది?" అని, లాహోర్ హైకోర్టులో నేడు పార్దివాలా అరెస్టు సందర్భమై తేబడిన కోర్టు ధిక్కారం కేసులో ప్రధాన న్యాయమూర్తి ముద్దాయిలను ప్రశ్నించెను.

పార్దివాలా బొంబాయివాసి, న్యాయవాది. గత నవంబర్ 9 వ తేదీన జయప్రకాశ్ నారాయణగారి విడుదలకోసం హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేసి, కోర్టుగదినుండి బయటికి రాగానే పోలీసులు ఆయనను అరెస్టుచేశారు- ఆతర్వాత పార్దివాలాగారు తన విడుదలకోసం గత నవంబర్ 12 వ తేదీన ఒక హెబియస్ కార్పస్ పిటిషన్ వ్రాసుకున్నాడు. ఆ సందర్భమై పంజాబు, బొంబాయి అడ్వకేటు జనరల్ గారలకు రెండు ఉత్తరాలు వ్రాశాడు. పిటిషను హైకోర్టులో ఇవ్వవలసిందనీ, ఉత్తరాలు అడ్వకేట్ జనరల్ గారలకు చేర్చవలసిందనీ చెప్పి సబ్ ఇన్ స్పెక్టర్ ఆస్టాక్ బేగ్ చేతికి పార్దివాలాగారు వాటిని అందజేశారు. తన అరెస్టు అక్రమమని పిటిషనులో, ఉత్తరాలలో, పార్దివాలాగారు తెలిపివుండిరి.

పత్రములు నిర్మూలింపబడినవి

"ఆ పత్రములను కోర్టువారికీ, తదితరులకూ అందజేయక ప్రతివాదులు కోర్టుధిక్కారం సల్పిరి"ని పార్దివాలా పక్షాన శ్రీ కె యం. మున్షీ గారు వాదించిరి.

ఆ పత్రము లెక్కడ వున్నవని ప్రతివాదుల న్యాయవాదిని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించెను.

ఆ పత్రములు నిర్మూలింపబడినవని న్యాయవాది ప్రత్యుత్తర మిచ్చెను.

న్యాయమూర్తి సర్ అబ్దుర్ రహమాన్: "హైకోర్టు నుద్దేశించిన పత్రం సైతం నిర్మూలం చేయబడినదా?"

ప్ర. న్యాయవాది: "అవును."

న్యాయమూర్తి: "వాటిని నిర్మూలం జేసిం దెవరు?"

ప్ర. న్యాయవాది: సబ్ ఇన్ స్పెక్టర్ బేగ్.

దరిమిలాన పిటిషనరును (పార్దివాలాగారిని) వదలివేసిరి. గనుక ఆ పత్రములను పంపనక్కరలేదని ప్రతివాదులు తెలిచిరని ప్రతివాదుల న్యాయవాది తెలియజేసెను.

ప్రధానన్యాయమూర్తి: "ఆ పత్రములు పనికిమాలినవో, కావో నిర్ణయించవలసింది

2-వ పేజీ చూడుడు

హిందుమహమ్మదీయ సమస్య

శీఘ్రపరిష్కారం అవసరము

సి. ఆర్ గారి ఉద్బోధ

సాంగ్లి ఫిబ్రవరి 13:—

శ్రీయుత సి. రాజగోపాలాచారిగారు నేడు మిరాజు నగరంలో ఉపన్యసిస్తూ, హిందూమహమ్మదీయ సమస్యనుగురించి ప్రస్తావించి ఇట్లు చెప్పిరి:- సాధ్యమైనంత త్వరలో యుద్ధం ముగియాలోపుగ హిందువులు మహమ్మదీయులు తమ విభేదములను పరిష్కరించుకొనకున్న దేశపు రాజకీయాభివృద్ధి ఆశపడలుకొనవలసియుండును. ప్రస్తుత యుద్ధ పరిస్థితులనుబట్టి బ్రిటిషువారికి విజయం సమకూరినదనియే చెప్పవచ్చును. ఒక లేక్ష్యముతో బ్రిటనులో అన్నిపక్షములవారు తమ సర్వశక్తులను కేంద్రీకరించుకొని పోరాటము గావించినందునవే వారి విజయం సాధింపగలిగిరి. మనముకూడ బ్రిటిషువారిని అనుసరించి దేశంలో బ్రిటను ఆధిపత్యాన్ని అంత మొందించుటకై అన్నిపక్షములు కలసి పని చేయుట అవసరము. సరసమను విధమున ప్రయత్నించినచో హిందూమహమ్మదీయ సమస్యాపరిష్కారం సాధ్యమని నానమ్మకం. సాంఘిక విజ్ఞానాది విషయములందు ఈ ఉభయసంఘములను పరస్పర స్నేహభావముతో మెలగుచున్నవి. ఇప్పుడు రాజకీయములందుగూడ స్నేహభావం ఏర్పరుచుకొన పూనుకొనవలసియున్నది.

ఇటాలియన్ యుద్ధరంగం దృశ్యాలు



రోమ్ ముట్టడికి అతి ప్రధానమైన వ్యాల్మోనేసి తీవ్ర ప్రతిబంధకము- ఆనదిని మిత్రసేనలు దాటి రోము దుర్గమును తీవ్రతరము చేసినది- వ్యాల్మోను మిత్రసేనలు దాటుచున్నదృశ్యం మొదటిది- మిత్రసేనను ఆదివారం రోజున ప్రార్థనలుచేస్తూవుంటారు- మతగురువు ప్రార్థనప్రారంభించుతూవున్నాడు-

రత్నగిరి పోలీసు మకాంపై దాడి

రత్నగిరి, ఫిబ్రవరి 13:—

25 మందుగల ఒకసంపు సభ్యార్పా పోలీసు స్పెషల్ క్యాంప్ మీదపచ్చిపడి, అడ్డువచ్చు పోలీసు సబ్ ఇన్ స్పెక్టరును, పోలీసు జవాన్లను గాయపరచి, తప్పించుకపోయిరని తెలియవచ్చింది.

దాడి జరిపినవారు దోపిడిగాండ్ర సంపులోనివారని అంటున్నారు.

రత్నగిరి, కొల్హాపూర్ రస్తాలో సభార్పావుని కి.

గాయపడిన పోలీసులు ఆస్పత్రిలో చికిత్స పొందుచున్నారు.

ఈ దోపిడిగాండ్ర సంపే ఇటీవల సభార్పాలో ఒక కల్లుగిడ్డంగిని బద్దలుగొట్టి అందులోని కల్లంతా క్రింద కొల్లించేశారని తెలుస్తున్నది.

పోలీసులు ఈ సంపుతో ఆచోకీకోసం ప్రయత్నపడుచున్నారు.

"చింతపండు" ఎగుమతి నిషేధం

గుంటూరు, ఫిబ్రవరి 14:—

గుంటూరు జిల్లా నుండి యెవ్వరుగాని చింతపండు "ఎగుమతి" చేయకూడదని గుంటూరు జిల్లాకలెక్టరుగారు ఉత్తరువు చేసారు. అలా చేసినవారు ఇండియా రక్షణచట్టము క్రింద శిక్షింపబడుదురు.

మార్షల్ కెస్సల్రింగ్ కొత్తసమరవ్యూహం

ఆంజియో రంగానికి అదనపు సేన

కాస్సినో ప్రాంతంలో నాజీల మొండిపోరు

లండన్, ఫిబ్రవరి 14:—

మార్షల్ కెస్సల్రింగ్ కొత్తగా మరొక విధాన దెబ్బతీయవలెనని ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. మిత్రబలతీవ్రస్థానవరములకు ఉత్తరాన జర్మనుసేనలు, హాంజర్ దళములు కేంద్రీకరింపబడుతున్నవి.

గత 10 రోజులుగా అతిమొండిగా బహుధరుగా ఎదురుదాడుల సాగిస్తున్నప్పటికీ, అవి ఫలప్రదం కానందున కెస్సల్రింగుకు ఈ సంకల్పం కలిగిందని తెలుస్తున్నది.

"మఠంలో పీఠం మానండి!"

కస్సినోవద్ద కొండపైవున్న క్రైస్తవ కాథలిక్ మఠంలో జర్మనులు పీఠం వేసి అక్కడ భద్రంగా వుంటున్నారు. మఠం మీద ఫిరంగులు ప్రేల్చబడినవి. ఇంతకాలంగా మిత్రరాజ్యశక్తులు వదలివేసినవి. ఇక లాభంలేదని నిశ్చయించుకున్నవి కాబోలు. 'పంచమసైన్యం' సంకేతంతో మఠంలోనివారికి కరపత్రములు విమానములనుండి విసరబడినవి. మఠం ఇకఖాళీగాకపోతే, దాని మీద గుండ్లుపడేది ఖాయమేనని కరపత్రములు సూచించినవి.

కస్సినో రక్షణకై జర్మనులు సాగించే యుద్ధతీవ్రతలో ఈమఠాన్మాత్రం చడలింపులేదు. కస్సినోపైని కొండను బద్దలు చేస్తే తప్ప అక్కడి జర్మనుల నిరోధాన్ని అరికట్టేవిధం గోచరం కావడంలేదు.

ఆంజియో రంగంలో పంచమసైన్య బ్రిటిషు దళములు స్థానికంగా జయప్రదమైన దాడులను సాగించినవి. కస్సినో ప్రాంతంలో అమెరికన్ దళములు బాగా ఒత్తిడిని కలుగకేస్తున్నవి. జర్మను లీ ప్రాంతంలో ఇంకా ఆబీ కొండను ఆధారం జేసుకుని పోరు సాగిస్తున్నారు.

ఆంజియోవద్ద శత్రునిరోధానికి అదనంగా వచ్చి సహాయపడిన సేనలు బాల్కన్ రంగంలోని జర్మను దళములని తెలియవచ్చింది.

ఒక లైన్యే వంతెనను అధీనం జేసుకోవడానికని బ్రిటిషు దళములు గత 24 గంటలలో కొత్తగా పురోగమనం సాగించినవి.

ఆంజియోలో దిగినప్పటి నుంచీ ఇంతవరకు మొత్తం 2000 మంది జర్మనులు మిత్రబలములకు ఖైదీలుగాపట్టుబడిరి. కస్సినోలో అమెరికనులు ప్రస్తుతం మరి 200 గజములు ముందుకుపెళ్ళిరి. ఆ పురపీఠములనిండా కూలినగృహములు ఫిరంగిగుండ్ల గుమకలు.

ఆంజియోరోడ్డుకు ఎదురుగా సరిసమానంగా పల్లి ఒక రైలుమార్గంలోని వంతెనను బాంకుబలసహాయంతో బ్రిటిషువారములు వశపరచుకున్నవి. 'స్నార్కీబోగీ' అనే ప్రత్యేకశాన్ని జర్మనులు తిరిగి ఆక్రమించుకున్నారు.

ఈ ఘట్టభేదనం నాలుగు పర్యాయాలు చేతులు మారింది.

కస్సినోకు నాలుగువ్యాన మైళ్లలోపున్న ఒక ప్రాంతంకోసం నిన్న జరిగిన పోట్లాటలో 100 మంది జర్మనులు హతులైరి. జర్మనులు సురలి పోలసివచ్చినది.

ఫ్లారెన్సుకు 20 మైళ్లు దక్షిణంగావున్న బ్యూసైన్ ఖైల్యేవంతెనపై మిత్రవిమానములు నిన్న ఫలప్రదమైనదాడి సాగించినవి.

జర్మను స్థావరములపై యథావిధిగా మిత్రరాజ్య విమానాలు దాడిజరిపినవి.

అట్టను, పంచమసైన్య రంగములలో గస్తీ చర్యలు జరుగుతున్నవి.

ఇంగ్లాండుపై దాడి

4 శత్రువిమానాలు నాశనం

లండను, ఫిబ్రవరి 14:—

నిన్న రాత్రికానానే శత్రువిమానాలు ఇంగ్లాండు నైరుతి భాగంపైని, లండను ప్రాంతంపైని, కూర్పు ఆంగ్లిమ్యాయందును, వచ్చి బాంబులు చాలచోట్ల వేసినవి. కొద్దిగ నష్టం కలిగెను. కొద్దినుండికి హానికలిగెను.

శత్రు విమానాలు నాశనం చేయబడినవి. ఒకటి తన విమానాశ్రయం నుండి లేచుచుండగనే నాశనం చేయబడెను. అని అధికారులు ప్రకటించిరి.

పంజాబు డిటెన్యూలను హింసించిన ఆరోపణ

అసెంబ్లీలో హోం మెంబరు ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:—

పంజాబులో కొందరు డిటెన్యూలను హింసించారనే ఆరోపణలగూర్చి సర్దార్ మంగళసింగుగారు అడిగిన ప్రశ్నకు హోం మెంబరు అసెంబ్లీలో యీ క్రిందివిధముగా ప్రత్యుత్తర మొసగిరి.

సర్దారు శార్దూల్ సింగు కవీశ్వర్, లాలా శంకరులాల్ (ఢిల్లీ) ద్విజెన్ బోసుగార్లను ప్రశ్నించటానికి ఇండియా ప్రభుత్వపు కోరిక ననుసరించి పంజాబుప్రభుత్వం వారిని లాహోరు ఫోర్టులో నుంచునట్లు ఉత్తరువు చేసెను. వారిని యేరీతిని గాని హింసచేయలేదు. సర్దార్ శార్దూల్ సింగు కవీశ్వరు, శ్రీ ద్విజెన్ బోసుగార్లు తామేవో హింసలకు గురియైనట్లు పిన్న పములు అంచనాచేసిరి. వారి ఆరోపణలు నిరాధారమైనట్లు తెలియవచ్చినందున ఆ విషయమై పంజాబుప్రభుత్వము యెట్టి చర్యకైకొనలేదు.

సర్దార్ శార్దూల్ సింగు కవీశ్వరుకు విద్యుచ్ఛక్తి ఫంకా యింటిభోజనము మున్నగు వసతులు యివ్వబడెను. ఈ సౌకర్యాలిచ్చినట్లు వారే ఒప్పుకొని యున్నారు. సెక్యూరిటీఖైదీల నిబంధనలలో అట్టి సౌకర్యాలు యివ్వ వీలులేకపోయినను వారికి ప్రత్యేక వసతులు చూపబడెను. కాని ఆ సౌకర్యాలు తరువాత ఉపసంహరింపబడెను. రాష్ట్ర కారాగృహములలో గల సెంట్రలు ప్రభుత్వ సెక్యూరిటీ ఖైదీలు రాష్ట్ర ప్రభుత్వాల నియమాలకు బద్ధులు కావలెను. పంజాబులో సెక్యూరిటీ ఖైదీలుగా నుండే కేంద్ర ప్రభుత్వంవారి ఖైదీలు కేంద్ర ప్రభుత్వానికి విన్నపాలు పంపుకోవచ్చును. కాని అవి ఆక్షేపణీయమైనవిగా నుండరాదు. సెక్యూరిటీ ఖైదీల అన్ని విన్నపాలనను తమకు పంపమని పంజాబు ప్రభుత్వమును కేంద్రప్రభుత్వం కోరియున్నది.

ప్రశ్న:— లాహోరుకోటలోని కారాగృహమునకు అసెంబ్లీసభ్యులు కొందరు పోయి అక్కడి సెక్యూరిటీఖైదీల పరిస్థితి కనుగొనుటకు ప్రభుత్వం అవకాశమివ్వగలదా?

ప్రస్తుత సమయములో ఆలా అవకాశమిచ్చుట భావ్యమని దోచదు. లాహోరు

గాంధి-ఇర్విన్ ఒడంబడికను విడనాడు ఉద్దేశ్యము లేదు

స్వంతానికి పండించు ఉప్పుపై పన్నుండదు

భారతశాసనసభలో ఆర్థికసభ్యుని వాగ్దానము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:—

కేంద్ర ఎక్సైజు పన్నులకును, ఉప్పుకును సంబంధించిన బిల్లును నేడు భారతశాసనసభవారు చర్చించిరి. ఈ బిల్లును ఆర్థికసభ్యుడు ప్రతిపాదించెను. క్లాజులకు ప్రతిపాదింపబడిన 89 సవరణలు పరిష్కరింపబడెను వీనిలో నొక్కటి తప్ప తక్కినవన్నియు శ్రీ టి. టి. కృష్ణమాచారిగారిచే ప్రతిపాదింపబడెను. ఆచారిగారి సవరణలలో రెండిని మాత్రము ప్రభుత్వమువా రంగీకరించిరి ప్రజలకు రోత పుట్టించునట్లు సోదాలుచేసి సరుకును వశపరచుకొన్నట్లు ఋజువైన అధికారులపై విధింపదగిన జరిమానాలను 500 రూపాయలనుండి 2 వేలవరకు పెంచుట ఒక సవరణ ఉద్దేశ్యమై యుండెను. దురుద్దేశ్యముతో అబద్ధపు సంగతులు తెలిపినవారికి శిక్షలు విధించుట రెండవ సవరణ ఉద్దేశ్యమై యుండెను. ఈ రెండు సవరణలను సభవారాపాదించిరి. బిల్లుపై చర్చ పరిసమాప్తము కాకపూర్వమే సభ బుధవారము వరకు వాయిదాపడెను.

వివరములు

సెలెక్టు కమిటీవారి నివేదిక ననుసరించి, కేంద్ర ఎక్సయిజు పన్నులను క్రోడీకరించి, సవరింపవలెనని ఆర్థికశాఖ సభ్యుడు ప్రతిపాదించిన బిల్లును నేడు భారతశాసనసభవారు విచారణకు తీసికొనిరి. సభవారు బిల్లును విచారింపవలెనని ఆర్థిక సభ్యుడు ప్రతిపాదింపగా, సదరు బిల్లును తిరిగి సెలెక్టు కమిటీకి పంపవలెనని కృష్ణమాచారిగారు గావించిన ప్రతిపాదనము అధ్యక్షునిచే నిరాకరింపబడెను.

జాతీయపక్షమునకు జెందిన శ్రీ కృష్ణమాచారిగారు బిల్లును ప్రతిఘటించుచు, బిల్లువల్ల కలుగు లాభనష్టము లన్నిటిని ఏ దశయందును ప్రజలకు స్పష్టముగా తెలియజెప్పలేదనియు, సమత్వ మేర్పరుచుటవల్ల ప్రజలు యిప్పటికంటె యెక్కువ బాధలకు, నియమ నిషేధములకు లోను కాగాదనియు, ఈ విషయములన్నిటిని సెలెక్టు కమిటీవారికి తెలిపియుండలేదనియు చెప్పిరి.

ఆర్థికసభ్యుడు చర్చకు సమాధానమిచ్చిన తరువాత బిల్లును సభవారు విచారింపవలెనను ప్రతిపాదనము అంగీకరింపబడెను.

2-వ పేజీ చూడుడు

జాతీయ, సామ్రాజ్యతత్వ శక్తుల సంఘర్షణ

లండన్ సభా తీర్మానం

(ప్రత్యేక విలేఖరి)

లండను, ఫిబ్రవరి 14:—

"ఈ యుద్ధకాలమునందు భారత స్వాతంత్ర్య పోరాటము సమన్వయము కానట్టి రెండుశక్తుల మధ్య జరుగు సంఘర్షణయైనది. ఈ రెండుశక్తులలో ఒకటి భారత జాతీయత. ప్రస్తుత అంతర్జాతీయ సంఘర్షణలో తన విధిని నిర్వర్తించుటకు స్వాతంత్ర్యాన్ని కాంక్షించుచున్నది ఈ శక్తి. రెండవశక్తి ఆ హక్కును నిరాకరించుచున్న బ్రిటిషు సామ్రాజ్యతత్వం." అని నేడు హాల్బరన్ హాల్లో జరిగిన మహాసభయందు సురేశ్ వైద్య విడుదలను కోరు తీర్మానమును ప్రతిపాదించుచూ శంకరమిత్రాగారు పల్కిరి. ఈ సభను బ్రిటన్లోని భారతసంఘ సమాన్య, స్వరాజ్య సంఘంవారు బ్రిటన్లోని భారతీయులను బ్రిటిషు సామ్రాజ్య సైన్యమునందు చేర్చు ప్రభుత్వ ఉత్తరువులకు అసమ్మతి తెలియజేయుటకు ఏర్పాటుచేసిరి. భారత కార్మిక సంఘాధ్యక్షులు హుసేన్ ఇమాంగారు సభాధ్యక్షతన వహించిరి. భారత రాజకీయబాధితులకు సహాయ మొనర్చుటకొక నిధినికూడా వసూలుచేయుచున్నారు. ఇప్పటికి 100 పౌనులు వసూలుచేయబడినవి. భారతీయులు కేవలం రాజకీయ కారణములవల్లనే సైనికనిర్బంధమును నిరాకరించుచున్నారని అధ్యక్షులు చెప్పిరి. బ్రిటిషు కామన్ వెల్తు పార్టీ, స్వతంత్ర కార్మికపక్షమున్నవారు కూడా సభకు హాజరై తీర్మానమును బలపరచిరి.

వ్యవసాయాభివృద్ధికి స్కీములు

ఇండియా ప్రభుత్వం ఆలోచించుచున్నది

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:—

ప్రస్తుతం పశువులపేడ అధికంగ పిడకలుచేయుట కుపయోగింపబడుచున్నదనియు, ఎరువుగ ఈ పేడనంతయు ఉపయోగించిన ఎంతో లాభములగలుగుననియు వ్యవసాయదారుల అభిప్రాయమైయున్నది యుద్ధానంతర అభివృద్ధిస్కీములు సందర్భమున వ్యవసాయనిపుణులు ఈ విషయమునుగురించిగూడ ఆలోచించుచున్నారు. గ్రామస్థులకు సమృద్ధిగ వంటచెరుకు పప్పయి చేయబడినచో పేడను పిడకలుచేయు పద్ధతి క్రమంగ తప్పిపోవచ్చునని కొందరు అభిప్రాయపడుచున్నారు. ప్రతి గ్రామంలోను సామాజిక భూములపై వంటచెరుకుకుగాను చెట్లు నాటుటకు ఒక స్కీము తయారుచేయబడుచున్నది. కాని గ్రామస్థులు తమ పాతవాడుకలను మార్చుకొనుట కష్టమని మరికొందరు అభిప్రాయపడుచున్నారు. యుద్ధానంతరం వ్యవసాయవిధాన నిర్ణయముగూర్చి సలహాలొసగ నియమింపబడిన ఉపసంఘ సమావేశం ఏప్రేలు 21 తే ఇన్పట జరుగుననియు ఆసమావేశంలో ఈవిషయమై చర్చజరుగుననియు తెలియుచున్నది.

కోర్టు ధిక్కరణనేరం

కోర్టు ధిక్కరణ నేరం నష్టగుసంగు కొన్ని మార్పులు గావింప ఇండియా ప్రభుత్వము గుద్దేశించుచున్నట్లు తెలియుచున్నది. శీఘ్రపొందినవారికి అప్పీలు సౌకర్యములనిచ్చుటకు, ధిక్కరణను గురియైన న్యాయమూర్తి విచారణయందు పాల్గొనకూడదనియు ఈ మార్పుల ఉద్దేశము కనిపించుచున్నది. ఈ మార్పులు సభలో ఈ విషయమై చర్చజరిగినప్పుడు ఈ మార్పులు సూచింపబడెను. ఈవిషయమై గ్రద్దగ ఆలోచింపప్రభుత్వ సభ్యుడు సర్ సుల్తాను అహమదుగారు వాగ్దాన మిచ్చియుండిరి.



సన్లైట్ రసాయన శాలలో పని చేయువారు చెప్పుచున్నారు . . .
"బట్టలను కాపాడుటయా?" అదే సన్లైట్ సోప్ నురుగుయొక్క ముఖ్యమైన ఉపయోగము. ముటికి బట్టలనుండి ముటికిని తనంతట తానే తీసి వేయును. బట్టలను ఉతుకు రాతిపై కొట్టవలదు. అందునే బట్టలో రంధ్రములు పడవు. స్వయముగా శుభ్రపరచు సుదుగులోని "స్వశక్తి" ముటికిని అంటిన వెంటనే దానిని పట్టుకొను చున్నది. నీటిలో నురుగును కడిగినవెంటనే ముటికియు నురుగుతో పోవుచున్నది. "
సన్లైట్ సోప్
స్వయముగా పనిచేయు నురుగుగలది
ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది
S. 67-33 TL
లివర్ బ్రదర్సుచే తయారు చేయబడినది

తృప్తి, ప్రశాంతత
హోయిగూర్చే ఒక కప్పు టీ త్రాగిన తరువాత—అనగా 'వరమా' టీ అన్నమాట. టీ కాని, కాఫీ గాని మెప్పులో కలపివచ్చినప్పుడు 'వరమా' అనేది గృహవాసులకు చెప్పివున్నది.
ఇండియా ఉత్పత్తియగు టీలలో బాలాపుచిది
వరమా
నరసుస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సేలం, దక్షిణ ఇండియా
MNK-22.VG.

దేవలము నోటీసు

లకవరపు కోట తాణా గులివిందాడ

అగ్రహారం తౌ॥ భక్య నెం. 8/A గల 16-0-0 రసులు చిన్నస్వామి నల్ల జిరాయితీ మెట్టగూమిలోని పాసు పుస్తకు 1-3-44 తేదిని 3గంటలకు విజయనగరం కోటలో నజరానాకు బహిరంగముగ ఏలం వేయబడును. పూర్తి వివరములకు లకవరపు కోట తాణా అమీనుగారికి గాని స్టేట్టు కలక్టరు వారికి గాని వ్రాయవలెను.

(సం)॥ కె. ఎస్. అనంతరామన్,
యస్టేటు కలక్టరు.

టెండరు నోటీసు

విజయనగరం మ్యునిసిపల్ ఆయు

వేద వైద్యశాలకు తే 31-3-1945 దీతో అంతమైన కాలమునకు ఆయుర్వేద మందులు వగైరాలు సరఫరా చేయుటకు టెండర్లు తే 28-2-44 దీ వరకు కోరబడుచున్నవి.

(2) విజయనగరం మ్యునిసిపాలిటీ పరుపుల డిపోకు తే 31-3-45 దీతో అంతమైన కాలమువరకు పరిగడ్డి, చిట్టు, తవుడు, పుల్లలు యినుప యిరుసులు నారవగైరా యితర సామానులు సరఫరా చేయుటకు టెండర్లు తే 28-2-44 దీ వరకు కోరబడుచున్నవి యితర వివరములు విజయనగరం మ్యునిసిపల్ హెల్త్ఆఫీసరుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, విజయనగరము. తే 25-1-1944. } వై. గురు రెడ్డి, మున్సిపల్ కమీషనరు.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO P. B 330, LAHORE.

LOVE LETTERS

4 Parts ..... 28 Letters.

A DARING BOOK WHICH CONtains private letters of love and romance. A best book for private study. Price Rs. 3/- special concessional price Rs. 2/- FREE. with every order a photo set of most beautiful and young girls is seat absolutely free. 4(2-69)

KARTAR SINGH. ATISH
2, Lal Chauk., LAHORE.

శిరోజముల అలంకరణమునకు దీనికన్న వేరేలేదు

ఫ్లోరి మెడికేటెడ్ హెయిర్ ఆయిల్ ఫ్లోరి లేబరేటరీవారిచే కనిపెట్టబడిన ప్రక్రియ ననుసరించి శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది. అది యిప్పుడు వెండ్రుకల టానిక్కులలో శ్రేష్ఠమైనదిగా నున్నది. అది కేశములను శుభ్రపరచి బాగుగా పోషించును. కుదుళ్లను బలపరచి వెండ్రుకలు దట్టముగా పెరుగునట్లు చేయును.

ఫ్లోరి కోకోనట్ హెయిర్ ఆయిల్ గూడ వీలైన సైజు సీసాలలో దొరకును.

ప్రతిచోట దొరకును.

FLORY LTD.,
P. O. Box No. 875, Bombay.
చెన్నరాజధాని డిస్ట్రిబ్యూటర్లు:- పాక్ ఇండియా ఏజన్సీస్, 117, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాయి

కాశ్మీర్
దగ్గుల అమోఘనివారిణి

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ బ॥ సప్తమి
1944 సం॥ఫిబ్రవరి 16 బుధవారం

బు॥ సూ॥ 9-20 విశా పూర్తి వర్జ్యం ఉ 12-14 ల 2-22 కు.

బు॥ అష్టమి ఫిబ్రవరి 17 గురువారం

సు॥ అ॥ 9-7 విశా ఉ 7-20 వర్జ్యం ఉ 11-32 ల 1-9 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ బ॥ సప్తమి
బుధవారము

రైల్వే లాభాలు

ఈ దేశమునందలి రైల్వేలకు, సంగ్రామారంభమునుండియు "పంట పండినట్లు" న్నది. 1942-43 వత్సరము నసీ రైల్వేలపై రు 45 కోట్ల లాభము వచ్చినది. ఈ దేశమున రైల్వేలు ప్రారంభమైనదాది ఇంతటి లాభము యే వత్సరమునను లభించియుండ లేదు. సంగ్రామ పూర్వపు వత్సరమున భారతదేశపు రైల్వే నికరాదాయము 30 కోట్లు. సంగ్రామారంభమునుండి అనువత్సర మీ యాదాయము అతివేగముగ హెచ్చుచు గతవత్సరము రు73కోట్ల దాటినది. అందు యంత్రసామగ్రి వగైరాల తరుగుదలలును పెట్టుబడిపై వడ్డీలును పోను 45 కోట్లు మిగిలినది. ఇదివరకు ఏర్పరచుకొనబడిన నియమము ప్రకారము,ఇందు రు 20 కోట్లు, కేంద్రప్రభుత్వపు సాధారణాదాయమున జేరవలసియున్నది.

యుద్ధ కార్యములకు దినదినము కోట్లకొలది సొమ్మును వెచ్చింపవలసియున్న కేంద్రప్రభుత్వమునకు, రైల్వేలనుండి ఇట్టి విరాళము లభించుట మిక్కిలి సంతసమును గల్గించుననుటకు సందియము లేదు. రైల్వే ఆదాయమునందీ యభివృద్ధి, నిజముగ దేశ సంపదయొక్క అభివృద్ధిని సూచించుచున్న యెడల-ప్రజలందరును గూడ, రైల్వేల లాభములగాంచి సంతసింపవచ్చును. కాని, 1942-43 సంవత్సరపు నివేదికను గాంచినచో నట్టి యభిప్రాయమున కెక్కడ నవకాశముండదు. ప్రయాణీకులకును రవాణాలకును గూడ, రైల్వే సౌకర్యములు పెనుకటి రెండువత్సరములలోనే కొంతవరకు తగ్గింపబడెను. నివేదిక వత్సరమున, ప్రయాణికుల బండ్లును,సరకుల రవాణా వాగెనుల సంఖ్యయును గూడ సరి 15-20 వంతులు తగ్గింపబడెను. సంగ్రామపు పూర్వపు వత్సరముతో పోల్చిన మెడల నిది నూటికి 37 వంతులు. దీని ఫలితముగ ప్రయాణీకుల సంఖ్య తగ్గినది. సరకు రవాణాల పరిమాణమునుగూడ తగ్గినవనియు, ఈ ప్రయాణీకులలో విశేషసంఖ్యాకులు సైనిక శాఖలకు సంబంధించినవారనియు,రవాణాయైన సరకులయందు గూడ చాలభాగము యుద్ధశాఖలకు సంబంధించినవనియు నివేదికయే అంగీకరించుచున్నది. దీనినిబట్టి ప్రయోజకరమగు వస్తుసముదాయపు ఉత్పత్తి రవాణాలు చాల తగ్గినవి స్పష్టమగుచున్నది.

రైల్వేల ఆదాయమునందీ యభివృద్ధి దేశీయ సంపదకు చిహ్నమగు వాణిజ్యాభివృద్ధివలనగాక "రవాణాగోటులను, ప్రయాణీకుల రేటులను హెచ్చించుట వలన" సంపాదింపబడెనని, రైల్వే అధికారులే అంగీకరించుచున్నారు. కనుక, తాత్కాలికమగు యుద్ధ పరిస్థితులచే, లభించిన ఆదాయమును గాంచి, ఎక్కువ సంతసింపవలసిన పెద్దియు గనుపింపకమానదు.

ఇట్టి స్థితిలో రైల్వే అధికారులు ప్రయాణీకుల రేటులను రవాణా చార్జీలను గూడ ఇంకను హెచ్చింపవలచుట విచిత్రముగ గనుపింపకమానదు. ఇదివరకు రేటుల హెచ్చించినను ప్రయాణీకుల సంఖ్య విశేషముగ తగ్గలేదనియు, వారి సంఖ్యను తగ్గించుటకుగాను చార్జీలను మరింత హెచ్చింపవలసివచ్చెననియు రైల్వే అధికారులు దెలుపుచున్నారు. 1942-43 వత్సరపు సంఖ్యలీ వాదము నే మాత్రము బలపరచవు. సినిలు ప్రజల ప్రయాణములు తగ్గెనని నివేదికయే దెలుపుచున్నది. ఒక్కొక్కరు ప్రయాణమొనర్చిన దూరము నూటికి 9.6 చొ॥ నను, సరకులరవాణాదూరము టన్ను 1కి నూటికి 0. 23 చొ॥ నను హెచ్చినది. దానిని బట్టి, ప్రజలు చిన్న ప్రయాణములకు గాని, తక్కువ దూరపు ఎగుమతులకు గాని రైల్వేల నుపయోగించుట చాలవరకు తగ్గించుకొనిరని స్పష్టమగుచున్నది. అదిగాక, క్రిక్కిరిసియున్న రైళ్లలో ప్రయాణమొనర్చుట యనినచో ప్రజలెపుడు భయపడిపోవుచున్నారు. అట్టిస్థితిలో, ప్రజ లనవసరముగ ప్రయాణమొనర్చుచుండిరనియు, వేడుకలకు గాను తిరుగుచుండిరనియు ఆరోపించుట కంటె హాస్యాస్పదముండదు.

కాని, తగినంత అవసరములేకుండగనే కొందరు ప్రయాణమొనర్చుచుండిరని అధికారులు భావించుచో, వానిని నివారించుటకు అధికారు చితరమార్గముల ననుసరింపవలెనే గాని రైల్వే రేటులనింకను హెచ్చింపరాదు. ఇందు వలన, అత్యవసరమగు పనులచే ప్రయాణమొనర్పవలసిన ప్రజలస్థితి మరింత దుర్భరమగును; రైల్వే 'ప్రయారిటీ"లనుపేర, అనవసరమగు సరకులరవాణాల నివారించుట కధికారు లిదివరకే కట్టుదిట్టములు గావించియుండిరి. కనుక, సర్కులు రైల్వేసరకుల రవాణాసౌకర్యము కుబారాగ ఉపయోగించుకొనచుండిరను వాదమున కవకాశమే లేదు. రవాణా రేటుల నింకను హెచ్చించినయెడల,వస్తువులధరలింకను విపరీతముగ పెరిగిపోవును. కనుక,రైల్వే అధికారు లిట్టిసంక్షోభ మార్గము ననుసరించుటకంటె, దేశమునకు గావలసిన రైల్వేసౌకర్యముల సాధ్యమగు నంతవరకు హెచ్చించు మార్గముల నన్వేషించుటకు, తమ ప్రతిభావిశేషముల నుపయోగించుటుచితము.

గుంటూరు హత్యకేసు

మదరాసు, ఫిబ్రవరి 15:—

గుంటూరుజిల్లా తాళ్లపల్లి గ్రామమునందు జెంచుబాలను జాలి ఈడిగాడు పసవేముల గ్రామంలో దగీం ఈడెగాడిని పహాకిస్తో కాల్చివంపెనను హత్య కేసు అపీలులో న్యాయమూర్తులు కింగ్, పాబుద్దీనుగార్లు నేడు, ముద్దాయి దోషంచేసినట్లు పూర్తిగా రుజువుకాలేదని, తీర్పుచెప్పి విడుదలచేసిరి.

బెజవాడ పేరుశనగవర్తకుల విజ్ఞప్తి

బెజవాడ, ఫిబ్రవరి 13:—

బెజవాడ గుంటూరు తదితర నగరాలలో పేరుశనగ స్టాటులు నిలవచేయబడు చున్నవనియు, కొందరు వర్తకులు ధార్వర్డ్ కాంట్రాక్టులు చేయుచున్నారనియు, ఈ వారాయుద్ధ ధార్వర్డు కాంట్రాక్టులను నిషేధించు ఉత్తరువును కఠినముగ అమలుపరుపవలెనని కోరుచు బెజవాడ పేరుశనగ వర్తకులు సినిలు డిస్టలియిల కంట్రోలరు వెనకలుగారికి విజ్ఞప్తి పంపుకొనిరి.

పోలీసు సమస్యలో రష్యా స్వార్థపరత్వం

ప్రజాస్వామ్యపద్ధతికై ప్రబలమైన ఉద్యమం సాగగలదు

ఫిబ్రవరి 14:—బొంబాయి కాలేజీల విద్యార్థుల సమావేశంలో వి. జే. టి. కాలేజీలో సోమవారం సాయంకాలం ఉపన్యసించుచు బొంబాయి కార్పొరేషను అధ్యక్షుడగు యం. ఆర్. మసానీగారు రిట్లు చెప్పిరి.

యుద్ధానంతరం యీ దేశంలోని రాజకీయోద్యమాలతో సంబంధించిన విద్యార్థులకు గ్రామాలలోని జనసామాన్యంతో సన్నివేశం కాకుండా చేయవలెనని బ్రిటిషువారు ప్రయత్నించేస్తారు. హిందువులలో గాని, మహమ్మదీయులలో గాని ఎవరైనను రాజకీయాందోళన చేయుచున్నట్టివారైన యెడల అట్టివారిని ఆకర్షించి ఒక ప్రభుత్వ వర్గమున కర్పిస్తారు. ఈ విద్యార్థులను పెద్దలందరు గ్రామాలలోని రైతుజనాన్ని ఉద్ధరించెద మని ఆదరణాభిమానములను ప్రకటిస్తూ ఉంటారు. గ్రామాలలోని ప్రజలు బస్తీలతో పోటీపంతము వేస్తూ ఉండాలి. యావద్భారత జాతియున్నూ కోరుచున్న స్వాతంత్ర్యముసంగతి ప్రస్తుతం ఆలోచించకుండా యీవిధంగా విద్యార్థులను మాత్రం ఆకర్షించి సమాధానపరచడం బ్రిటిషువారు అవలంబించెడి వ్యవహారతంత్రముగానున్నది. కాని యీ తంత్రము యిప్పుడు సాగునని నాకు తోచదు. గాంధీజీ రంగంలోనికి కాకపూర్వము యీ తంత్రం సాగితే సాగియుండగలదు. ఈ సమయంలో మనము యీ పక్షకు నిలువబడి ఆర్థికగతిలోనున్న గ్రామవాసులను రైతుజనాన్ని ఉద్ధరించుటకు పూనుకొనియెడల మనపంథా చెడ్డదికాదు. కాబట్టి గవర్నమెంటువారు తయారుచేయుచున్న యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమములను యీ దృష్టితో విమర్శించాలి.

భారతదేశ ఆర్థిక పురోభివృద్ధికై పంచదశ వర్ష ప్రణాళిక యొకటి తయారుచేయబడినది. ఈ ప్రణాళికను విద్యార్థులు జాగ్రత్తగా చర్చించి విమర్శింపగోరుచున్నాను.

రష్యా స్వార్థపరత్వం

ప్రస్తుత సంగ్రామంలో సైనికబలములు ఏ విధముగా మార్పులు చెందినప్పటికీ, యుద్ధానంతరం ప్రపంచంలో మూడు లేక నాలుగు పెద్దరాజ్యాలు ప్రబలంగా ఉంటాయి. అక్కరాజ్యాలు ఓడింపబడినట్లయితే అమెరికా, బ్రిటిషు సామ్రాజ్యం, రష్యా అను మూడు ప్రభుత్వాలు ప్రపంచానికి ఆధిపత్యం వహిస్తాయి. ఇతరపెద్ద రాజ్యములపలెనే రష్యా కూడా తన స్వలాభంమాత్రమే చూచుకుంటూ ఉంటుంది. పోలెండు ప్రభుత్వం ఫాసిస్టుపక్షంగా ప్రవర్తిస్తున్నదని రష్యాప్రభుత్వపక్ష పత్రికయగు ప్రవడా వ్రాసెను. ప్రస్తుతము ఏర్పడియున్న స్వతంత్ర పోలెండు ప్రభుత్వమంత్రివర్గములోని ప్రధానమంత్రి పోలెండు పార్టీవాడు, సోషలిస్టుపార్టీ మంత్రులు మాస్కరున్నారు. ఈ ముస్కరులో ఒకడు డిప్యూటి మంత్రిగా వ్యవహరిస్తున్నాడు. ఇద్దరు మంత్రులు క్రిస్టియను కౌశ్మికపక్షమువారు. ఇద్దరు మంత్రులు కన్సర్వేటివు పార్టీవారు. ముస్కరు మంత్రులు పార్టీసంబంధం లేనివారు.

ఇటువంటి పోలెండు మంత్రివర్గమును గురించి రష్యా ప్రభుత్వపక్ష పత్రిక ఆరీతిగా నిందిస్తూ, అది ఫాసిస్టు పక్షపాతి మానవర్గమని వ్రాయడంచూస్తే ఎట్లా ఉన్నదంటే, మన కమ్యూనిస్టులు కొందరు జయప్రకాశనారాయణగారిని నిందించి ఆయన దేశద్రోహియనియు, పంచమాంగదళములో చేరినవా డనియు నిరసించినట్లుగా ఉంది.

ఇదంత వకనాటకం

రాజ్యాంగ విధానమునకు సంబంధించిన వ్యత్యాసములుగాని మార్పులుగాని రష్యా ప్రభుత్వాన్ని అంత యెక్కువగా బాధించుటలేదని తోచుచున్నది. రష్యాలో చేరిన 16 రాష్ట్రములకు సంపూర్ణ స్వపరిపాలనా స్వాతంత్ర్యము నొసంగుచున్నామని రష్యా ప్రభుత్వ మిటీవల ప్రకటించింది. యింతా ఒక నాటకం. ఏ రాజ్యాలమీదకు రష్యా దండెత్తి ఆక్రమించుకొనగోరుచున్నదో అట్టి రాజ్యాలను రష్యా రాజ్యంలో అంతర్భాగాలుగా చేర్చుకొనుచున్నప్పుడు అట్టిది అక్రమమని అమెరికా ఇంగ్లాండులు మాషించకుండా ఆక్షేపించకుండా ఉండే నిమిత్తమై యీవిధంగా అన్ని పరగణాలకు సంపూర్ణ స్వాతంత్ర్యం యిస్తున్నామని రష్యా ప్రభుత్వం ముందుగా ప్రకటించింది. అన్యరాజ్యాక్రమణ అక్రమమని చర్చిలు ఆక్షేపించేయెడల స్టాలిను వెంటనే చర్చిలకు జవాబుచెప్పగలడు. సంధి పత్రములను వ్రాసికొనేటప్పుడు ఆసంధిపత్రముల సభలో ఇండియా ప్రభుత్వం తరఫున సర్ ఏ. రామస్వామి మొదలియారుగారున్నూ, సర్ కుహమ్మద్ ఉస్మానుగారున్నూ సంతకములు చేయగల్గిన యెడల ఫిన్లండు తరఫున సుస్సెనిను యెందుకు సంతకం చేయకూడదూ? బల్గేరియా తరఫున డెమిట్రోవు యెందుకు సంతకము చేయరాదు? అని స్టాలిను ప్రశ్నించగలడు. కనుక ఈవిధంగా వివిధ రాజ్యాల సంతకములతో యీ పర్యాయము వ్రాసికొనబడే సంధిపత్రము వెనుకటి వర్సేల్సు సంధిపత్రమును తలదన్నినదై యుండగలదు. ఆ నాటి వర్సేల్సు సంధిపత్ర సభలో అప్పటి అమెరికా ప్రెసిడెంటగు వుడ్రోవిల్సను కొన్ని పెద్ద పెద్ద ధర్మ సూత్రాలు నిర్వచించినాడు. ఈ సభలో అటువంటి శ్రీరంగనీతులు కూడా ఉండవు కాబట్టి ఇటువంటి సంధిపత్రాలు వ్రాసికొనుటవల్ల బలమైన యీ పెద్ద రాజ్యాలవారికి మరికొన్ని యుద్ధాలు తిరిగి సంభవింపకమానవు.

నియంతృత్వ పద్ధతి పోవాలి

ఈ ఇరువదవ శతాబ్దంలో రెండు ప్రబలమైన శక్తి ప్రభావములు పని చేయగలవు. ఆసియాఖండ రాజ్యాలకు ఇతర వలసరాజ్యాలకు స్వాతంత్ర్యము కావాలి. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ సమస్యకూడా ఇందులో చేరినదే. ఈ రాజ్యాలలో శ్వేతజాతులు తమకు ఆధిపత్యం ప్రాబల్యం కావలెనంటాయి. ప్రపంచసంచలన హేతువింకొటికూడా ఉంటుంది. ఏకపార్టీలో ఏకపార్టీ నాయకునితో సర్వాధికారము వహించే ప్రభుత్వ పద్ధతి హిట్లరు పద్ధతియైనప్పటికీ, స్టాలిను పద్ధతి యైనప్పటికీ, నిర్మూలమై వ్యక్తిస్వాతంత్ర్యమును సమకూర్చెడి సాంఘిక ప్రజాస్వామ్యపద్ధతికొరకై ప్రబలమైన ఉద్యమం ప్రపంచమంతటనూ సాగగలదు. ఇప్పుడు నడివయస్సులో ఉన్న మీరు యీ స్వాతంత్ర్యోద్యమములందు ఉత్తరోత్తర పాల్గొనవలసియున్నారు. ఈ రెండు ముఖములుగా ప్రజ్వలితమైన స్వాతంత్ర్య సాధనకు గాంధిమహాత్ముడు చాలా సార్థకమైన కృషిచేసియుండెను. గాంధి మహాత్ముడు సూచించిన సాధనమార్గములను మీరు చేకొని అనంతరకృషి చేయవలసియున్నది.

మార్షల్ దీవులు

మరికొన్ని మిత్రవశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 14:—

న్యూ బ్రిటనుకు, న్యూనిషిమధ్య విటిగూ జలసంధి సమీపంలోని రూకా దీవిని, న్యూ బ్రిటనులో జెన్సింగు అగ్రంవద్ద మరొక తావును మిత్రబలములు ఆక్రమించినవని అధికారికత్యా నెల్లడి చేశారు.

మార్షల్ దీవులలో శత్రు ఆధీనంలోని మూడు ప్రదేశములపై మిత్రరాజ్య విమానములు గత మూడు రోజులు ఏకధాటిగా దాడులు జరిపినవి. పసిఫిక్ శత్రు ధూర్తాపారములకు చాల నష్టం కలిగింది.

క్వాజెలీన్‌పై శత్రువిమానములు కొన్ని రిన్న మెన్న దాడి జరిపినవి. ఎనిజంగ్ అనే ప్రదేశంపై అమెరికను విమానాలు దాడి జరిపినవి. ఇది మార్షల్ దీవులలో పశ్చిమ దిశను చాల కొనలో వున్నది. క్వాజెలీన్ నుండి 200 మైళ్ల దూరాన ఈశాన్యంలోని యంటిపిక్ దీవిలోని శత్రుస్థావరాలపై మిత్రరాజ్య విమానదాడి జరిగింది.

ఇటలీలో ఫిన్లండు సైన్యాలు లేవట!

లిస్బను, ఫిబ్రవరి 13:—

ఇటలీలో ఫిన్లాండుసైన్యాలు వున్న పని మాస్కో చేస్తున్న ప్రచారం కేవలం నిరాధారమైనదని ఫిన్లాండు విదేశాంగ కార్యాలయం ప్రకటించినట్లు ఇక్కడి ఫిన్లాండు రాయబారకార్యాలయం తెలియజేస్తున్నది.

ఫిన్లండు – రష్యా రాబీ?

స్టాకహోమ్, ఫిబ్రవరి 14:—

సుప్రసిద్ధ ఫిన్లాండు రాజకీయవేత్త పాసికివీ రష్యాకు సంధిమరతులను పంపెనని వదంతులు కొందరు అంటున్నారు. పాసికివీ ఇక్కడకు వచ్చివున్నాడు. ఇంకా సోవియటు రాయబార కార్యాలయానికి వెళ్లలేదు.

సరిహద్దుగాంధి ఆరోగ్యము

పెషావరు, ఫిబ్రవరి 11:—

ముస్లిమ్‌లీగు పార్టీవారు పశ్చిమాయకులలో నొకడగు ఖాన్ అబ్దుల్ రషీదు యమ్. యల్. ఏ. గారు ఇటీవల అబ్దులు గఫ్ఫారుఖాన్‌గారిని వారిపురా పెంట్రలు జెయిలో చూచిరి. అబ్దుల్ గఫ్ఫారుఖాన్‌గారి శిరోవేదన జాగా సయమైనట్లు తెలియుచున్నది.

స్కాపుకు 30 మైళ్లలో సోవియట్ సేనలు

మాస్కో, ఫిబ్రవరి 14:—

లటేవియా ముఖద్వారమగు స్కాపునగరంపై పునకు వెనరలు గవరోవుగారి సేనలు మూడువైపులనుండి చొచ్చుకొనివచ్చుచున్నవి. 75 మైళ్లి ముఖమున రష్యాసేనలు 5 దినములు త్వరితగతిని పురోగమనం సాగించి దాదాపు 50 మైళ్లు ముందుకు నడిచి పైప్లై యుస్సునది దాటి ప్రస్తుతం స్కాపు నగరానికి 40 మైళ్లి దూరమున నున్నవి.

ఈ ప్రాంతంలో జర్మను సేనలు పూర్తిగా వెనకకొట్టబడి దారి తెమ్మనేక పారిపోవుచున్నవి. ఇంత త్వరితంగా లుగా నగరం రష్యాసేనలవశ మగునని గాని; తదనంతరం స్కాపుపై పునకు పురోగమనం ఈ విధంగా తీవ్రరూపం దాల్చునని గాని జర్మనుసేనాపతులు తలచియుండ లేదు. చెల్లాచెదరై పోయిన జర్మనుసేనలు స్కాపు చేరుకొనుట అసంభవము. కొన్ని దళములు ఎస్టోనియాలోని టార్టూనగరాన్ని చేరుకొనగ ప్రయత్నించుచున్నవి. మరికొన్ని సేనలు ప్స్కరయా రష్యాపై పునకు పోవుచున్నవి గాని మరొకవైపునుండి వచ్చుచున్న రష్యాసేనలు పారిపోవుచున్న ఈ దళములకు అడ్డముగ వచ్చుచుండుటచే ఈ దళముల వినాశనం తప్పదని తోచుచున్నది. ఒక రష్యాసైనికదళం సాట్సినాన్వా పైల్వే మార్గము మీద మరొకదళము లుగాస్కాపు పైలుమార్గము పై పునను వచ్చుచున్నది. ఈ పైలుమార్గమున లుగాకు 24 మైళ్లు పైరుతిపక్కనయున్న ప్లస్యుస్కస్టేషనును స్కాపుకు వాయవ్యంగా 45 మైళ్ల దూరములో నున్న సరుగిస్టేషను రష్యాసుల వశమైనట్లు ప్రకటింపబడినది.

క్రివాయిరాసుప ఆర్మీయంగా రష్యాసేనలు చొచ్చుకొని వచ్చుచున్నవనియు, ఇట్లెరుసిపస్సు సరస్సుల మధ్య జర్మను సేనలు నాతం రక్షణల నేర్పరచుకొనుచున్నవనియు, ఈ సందర్భమున లుగా నగరం ఖాళీచేయబడినదనియు, జర్మనులు ప్రకటించియున్నారు.

కోర్సను పతనం

చూడుపు ఉత్తరంగా 45 మైళ్ల దూరములోను కోర్సేపుపు పైరుతిగ 25 మైళ్లు దూరమున నున్న కీపు ప్రాంతపు నగరమగు కోర్సను రష్యాసేనల వశమైనదని అధికారప్రకటన గావింపబడినది.

కావలి డాక్టరు వివాహం కేసు

మద్రాసు, ఫిబ్రవరి 15:—

డా॥ టి. వి. చంద్రమతి, కావలి (నెల్లూరు జిల్లా) లోని ఇంటు అసిస్టెంటు సర్జను, తనపై దాఖలుచేసిన మోసపుకేసు కావలి సబుడివిజనలు మేజస్ట్రీటుకోర్టునుండి యింకో కోర్టునకు మార్చవలెనని, షేకు పాషా మియాను దాఖలుచేసిన అర్జీని న్యా॥ కుప్పస్వామయ్యరుగారు నేడు హైకోర్టులో అంగీకరించిరి.

డా॥ చంద్రమతి షేకుమియాను 28-9-43 వ తేదీన రహస్యంగా పరిచయం చేసుకొని, తన బంధువులందరికి మిత్రుడనని చెప్పి, తరుచు తన యింటికి వచ్చుచు, మతం మార్చుకొని తనను వివాహ మాడెదనని మోసం చేసెననియు, తనకు పెద్ద ఉద్యోగం కలదని చెప్పెననియు, మదరాసులో నర్జను జనరలు పెర్సనలు అసిస్టెంటు మహమ్మదీయుడు తనకు తెలుసును గనుక అతన్ని వెన్నిసు ఆటో విందుకి పిలుతునని యు చెప్పి తనవద్ద రూ 200 ఒక సారి రూ 175 యింకో సారి చేబదులు తీసుకొనెననియు, వరంగలునుండి తనకు యింకో సంబంధం వచ్చింది కనుక దాన్ని తప్పించుకొనుట కవసరమని చెప్పి తనతో ఫోటో తీయించుకొనెననియు, 30-4-43 తే మదరాసులో వీడికి తీసుకపోతానని చెప్పి, రిజిస్ట్రారు దగ్గిరికి తీసుకపోయి ఫోటో బయలు పెడతానని బెదిరించి "ప్రేమ ఒకెంబడికి" సంతకంచేయించి రిజిస్టరు చేయించెననియు, అవి వివాహంకాదనియు, డా॥ చంద్రమతి కేసు అర్జీలో నేరములు మోపెనని.

కావలి సబుడివిజనలు మేజస్ట్రీటు డా॥ చంద్రమతి యింటిదారునున్నారనియు, ఆమె సలుకుబడిగల ఉద్యోగినగుట, ఆకోర్టులో తనకు న్యాయం దొరకదని షేకుమియాను హైకోర్టులో అర్జీపెట్టగా అంగీకరించబడెను.

కృష్ణా జిల్లా కలెక్టరు

మద్రాసు, ఫిబ్రవరి 15:

ఎం. రంగస్వాంబంగారుగారు, గంగల్టట్టు జిల్లా కలెక్టరు కృష్ణాజిల్లా కలెక్టరుగా రా. బ. డి. మూర్తిగారి స్థలములో నియమింపబడిరి.

హెచ్. శాంగారు, 8 నెలలు సెలవు పొందగబడిరి.

గాంధీ-ఇర్విన్ ఒడంబడిక

1-వ పేజీ తరువాయి

తరువాత క్లాజులపై చర్చ జరిగెను. స్వంతానికి పండించుకొను ఉప్పుకు సంబంధించిన సవరణను శ్రీ కృష్ణమాచారిగారు ప్రతిపాదించుచు, పదమూడు సంవత్సరముల నుండియు, అనగా గాంధి-ఇర్విన్ ఒడంబడిక సమయమునుండియు అమలులోనున్న ఆచారమును శాసనపూర్వకముగా ధ్రువపరుచుటసమంజసమని చెప్పిరి.

వి. ఎస్. శాస్త్రిగారు సవరణను బలపరుచుచు, సవరణవల్ల దేశముసందలి అతి పీడజనమునకు లాభకులగునని చెప్పిరి.

చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు, ఆర్థిక సభ్యు డిట్లు ప్రకటించెను:—

చాలకాలమునుండియు నున్న గాంధి-ఇర్విన్ ఒడంబడికను విడనాడుట ప్రభుత్వమువారి ఉద్దేశ్య మెన్నటికిని గాదు. వ్యావహారిక సంబంధమగు చిక్కులేమియు లేని యెడల సభవారి కోర్కె నంగీకరింప నేను సర్వసిద్ధముగా నున్నాను. ఈ విషయమును బాగుగా పరిశీలింప వీలగుటకుగాను ప్రస్తుతము ఈ సవరణను ఆపి యుంచవలెను. స్వంతానికి పండించుకొను లేదా పోగుచేయు ఉప్పుపై పన్ను విధించు నుద్దేశము ప్రభుత్వమువారికి లేదు.

బిల్లు ననుసరించి అరెస్టుచేయు నధికారమును కొంతమంది కేంద్ర ప్రభుత్వోద్యోగుల కొసంగగోరుచున్న 18 నక్లాజుకు కృష్ణమాచారిగా రొకసవరణ ప్రతిపాదించిరి. ఇన్‌స్పెక్టరు హోదాకంటె తక్కువ హోదాకలవా రెవ్వరికిని అరెస్టుచేయు అధికారమివ్వరాదని సవరణకోరుచున్నది.

ఆర్థికసభ్యుడు ప్రత్యుత్తర మొసంగుచు ప్రతి ఫ్యాక్టరీలోను ఇన్‌స్పెక్టరు హోదావారుండుట అసంభవమని చెప్పెను. ఈ సెక్షను క్రింద నొసంగు అధికారములను పరిగా విభజించెదరని ఆయన వాగ్దానమొసంగెను. సవరణ నిరాకరింపబడెను.

కోర్టుధిక్కారం

1-వ పేజీ తరువాయి

కోర్టువారు. కోర్టువారి వాక్కును భుక్తం చేసుకొని అధికారం చలాయించేటందుకు వారు పూనుకోరాదు."

నిర్మూలనము ఎవరు వుత్తరువు చేసిరి?

"ఆ పత్రములను ఎవరి ఉత్తరువుల ననుసరించి సబ్‌ఇన్‌స్పెక్టరు నిర్మూలం చేసెను?" అని న్యాయమూర్తి సర్ రహీంగారడుగగా, "పోలీసు సూపరింటెండెంటు ఉత్తరువుల ననుసరించి" అని ప్రతివాదుల న్యాయవాది సమాధానం చెప్పెను.

"పోలీసు అధికారులకు కోర్టువారి యెడల ఎంత గౌరవమున్నదీ, పిటీషనును నిర్మూలం చేయడంవల్లనే తెలుస్తున్నది." అని శ్రీ కె. యం. మున్షీగారనిరి.

ఈకేసును పంజాబు హైకోర్టు ఫుల్ బెంచి విచారిస్తున్నది. వాది పార్టీవారు ప్రతివాదులు పంజాబు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు, పంజాబ్ పోలీసు సూపరింటెండెంట్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్టాక్‌బేగ్.

కేసు విచారణ ఆరంభంలో కోర్టులో ప్రతివాదులు కనుపించకపోగా, ప్రధాన న్యాయమూర్తి "ప్రతివాదు లిక్కడ ఎందుకు లేరు? కోర్టు ధిక్కార నేరానికి వారిని ఎందుకు శిక్షించకూడదో అడగవలసివున్నది. కోర్టులో వారు హాజరుగా వుండవలెను."

తక్షణం ప్రతివాదులను పిలిపించెదననీ, కోర్టులో వారు కోర్టుగా హాజరుగా వుంటారనీ ప్రతివాదుల న్యాయవాది తెలియజేసెను.

కేసువిచారణ తిరిగి ఫిబ్రవరి 17 వ తేదీన జరుగుతుంది.

శ్రీ మంతెన వెంకటరాజు

తురగా పురుషోత్తముగార్లకు పేరోలు

మద్రాసు, ఫిబ్రవరి 15:

వారి భార్యకు ఆరోగ్యము సరిగా లేనందున తంజావూరు జైలునుండి శ్రీ మంతెన వెంకటరాజుగారిని నెలరోజులు పేరోలు మీద వదలిరి. శ్రీ పురుషోత్తంగారికి 15 రోజులుఇచ్చిరి. వారిద్దరు నేడుదయ మిక్కడికి వచ్చిరి. సాయంకాలం బయలుదేరి శ్రీరాజుగారు నిమ్రోలు, శ్రీ పురుషోత్తంగారు పలివెల వెళ్ళెదరు.

గుడ్సు ట్రెయినులు దీకొనుట

మదరాసు, ఫిబ్రవరి 14:—

నిన్నను మదరాసునకు 26 మైళ్ల దూరమున కవరపేట స్టేషను వద్ద నిలచియున్న ఒక గుడ్సుట్రైలుతో స్టేషనులోకి వచ్చుచున్న వేరొక గుడ్సుట్రైలు దీకొన్నందున, రెండ్లురి పెట్టెలు పట్టాలు తప్పినవి. ఇంజను బోనిడివారు పైకెక్కుటకు తప్పించుకొనిరి.

సుత్తి, వులివల్లనే ఇనప పెట్టెలు తయారుకావు

ఉక్కుబాంటి ఇనపపెట్టెలను తయారుచేయటానికి సరియైన పరికరాలూ, మంచి అనుభవమూ కావాలి. లోహంతో ఏదోవిధంగా పెట్టెలు తయారుచేసి వాటిని "సేఫు" అనటానికి అత్యల్ప శ్రమ అవసరంలేదు. మంచివని కేవలం మాటలతోనే కాక ప్రత్యక్షంగా అగ్నికి, దొంగలకు అలవి కాని మిక్కిలి శ్రేష్ఠమైనవని రుజువుకాబడిన ఇనుపపెట్టెలు తయారుచేయుటకు అవసరమైన వస్తుసామగ్రి, పేటెంటు చేయబడిన పద్ధతులు, వందలకొలది నిపుణులైన పనివాళ్లతోపాటు ఇనపపెట్టెల నిర్మాణమునందు 50 సంవత్సరాల అనుభవము స్వాధీనంలో గాడ్రెజ్ వారికే వున్నవి.

యుద్ధ సమయంలో ప్రభుత్వాలు, ద్యాంకులు, సంస్థలు తమ అమూల్యములను భద్రంగా సంరక్షించుకోటానికి అనేక లక్షలరూపాయల విలువగల గాడ్రెజ్ సేఫులను చేజిక్కించుకొని కొనియున్నారు. నమ్మకమైన సంరక్షణ సామగ్రిని పొందానికి అందచేయుటమే కాక గాడ్రెజ్‌వారు ఇప్పుడు ఇంకా ముఖ్యమైన యుద్ధావసరాలకు కూడ తోడ్పడుతున్నారు.



Godrej
గాడ్రెజ్

పేటెంటు 16 - వంపుల
అతుకులు లేని
ఇనపపెట్టె

అగ్నికి, దెబ్బలకు, దొంగలకు అలవికానిది.

గాడ్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.

ఇనపపెట్టెలు - సేఫ్ డిపాజిట్ వాల్టులు - భద్రమైన పొదుగులు - ఖజానాపెట్టెలు - నగదు - నగలపెట్టెలు - ఉక్కు దీరువాలు - ఉక్కు అలమారాలు - ఉక్కు అరలు - లైబ్రరీ స్టాకులు - పైలింగ్ పరికరాలు - ఆఫీసులు, ఆస్పత్రులు, గృహాలకు తోహపు సామాను, తాళాలు - గడియలు.



ప్రాచ్య దేశంలో ఈ శాఖలో మొట్టమొదటి వారేకాక బహు విధివిధిగా తయారుచేయు మాన్యుఫాక్చరర్లు

దయచేసి ఖాళీసీసాలను వాపసుచేయండి!

"మద్రాసు గవర్నమెంటు బ్రాండు పార్కు లిక్ ఆయిల్ యొక్క ఖాళీ పచ్చ సీసాలను, తిరిగి మరో నిండు సీసా కొనుక్కునేటప్పుడు, పత్రకులకు పెక్కు పెదవకుండా వాపసు చేయవలసినదిగా ఖాతాదారులను కోరదగినవైనది. అట్లు వాపసు చేయబడు ప్రతి ఖాళీసీసాకు బేక్‌లైట్ మూతలతో సరిగావున్నచో 4 అణాలు, బేక్‌లైట్ మూతలు లేకున్నచో 3 అణాలు చొప్పున తిరిగి యిచ్చుటకు డీలర్లకు అధికార మొసంగబడినది. మీ సహకార మపేక్షింపబడుచున్నది.

గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, శాలికట్.

బహిష్టు నిలిచిపోయి సంతాప పడుచున్న స్త్రీ

"ఆక్టిమన్" బిళ్లలు వాడవలెను.

ఆక్టిమన్ నిరపాయకరమైనది. గుణమిచ్చును ఏ కారణమువల్ల నిలిచిపోయిన బహిష్టు అయినను, 24 గంటలలో చక్కబడును. గత 30 యేండ్ల నుండి డాక్టర్లు వాడుచున్నారు.

నోటు:—ఈ బిళ్లలు గర్భిణీ స్త్రీలకు వాడగూడదు. ఇతరులకు ఒకసీసా చాలును (ఇంగ్లండులో తయారైనది)

ఖరీదు పూర్తి మోతాదు రు. 7-8, సగం మోతాదు రు. 4-8, పి. పి. చార్జీ వేరు.

అన్నిరకాల కెమికల్ అండ్ మెకానికల్ కాంట్రాక్టు స్టేట్సులు దొరకును.

స్త్రీల గర్భనిరోధానికి ఆస్పిరిన్ గర్భనిరోధి జెల్లీ (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 3-8
బర్త్‌కాప్ గర్భనిరోధి చూర్ణం (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 2-0

పోస్టేజి వేరు.

పురుషులకు రబ్బరు సాధనములు

వెరోటెక్సు (ఫ్రెంచి లెటర్సు (మేలురకము)	డజన్	రు. 3-8	పోస్టేజి వేరు
వెరోటెక్సు (ఫ్రెంచి లెటర్సు	డజన్	రు. 2-8	మచ్చు:—రు. 1/- లోపు
రిక్ వాసులిన్ పొరకన్సు	,,	రు. 7-8	ఆర్డర్లకు పోస్టల్ ఆర్డరు
లేటెక్సు అమెరికన్ టిప్సు (మేలురకం బల్కు మాల్డు)		రు. 7-8	గాని అ॥ 1½ స్టాంపులు గాని పంపుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

VERONA TRADING CO., Davar House, Opp., Kitab Mahal 199, Hornby Road, BOMBAY I.

స్టాకులు దొరకుచోటా: బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ.

శ్రీ మహాబ్రహ్మసింధూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరాజ్ఞ్యౌషధశాల, రాజమండ్రి, తూర్పుగోదావరి

రాష్ట్రవార్తలు

మా విలేఖరుల వద్దనుండి

బళ్లారి

శైథిల్యమైనదేనింకికి ధాన్యం అమ్మినవారనే నేరం క్రింద శిక్షింపబడిన శ్రీ. వీరన్న పెట్టి గారు దేవనన్న కోర్టులో అపీలు చేయగా జరిమానాను తప్పించి, కొంతగానాదాన శిక్షను రద్దుచేసినారు.

విజయనగరం

విశాఖపట్టణంజిల్లా నిమ్నజాతుల మహాజనసభగా కాతమ్మయ్య నాయుడుగారి అధ్యక్షతక్రింద సమావేశమై కొనసాగుచూ జరిగిన అఖిలభారత నిమ్నజాతుల మహాజనసభలో బి. ఆర్. అంబేద్కరుగారు నిమ్నజాతీయులు హిందూమతమును విడవాడివేయవలెనను సూచన తమ కెంతమాత్రము అంగీకారముగ లేదనియు, డాక్టరు అంబేద్కరుగారిపై తమకు విశ్వాసము లేదనియు ప్రకటించుచు తీర్మానించడమైనది.

గుంటూరు

జిల్లాబోర్డు సమావేశము రా॥ బి॥ కే. రంగస్వామి మొదలియారు (స్పెషల్ ఆఫీసరు, గుంటూరు) గారి అధ్యక్షత క్రింద జరుపబడెను.

మద్రాసులో "దెవుడు, మూగి" ఒళ్లో చదువుచున్న శ్రీయుత యస్. వి. శ్రీనివాసరావు, శ్రీమతి వెంకుబాయిగార్లకు యిప్పుడు జిల్లాబోర్డు యిచ్చుచున్న "వేతనము" (స్టయిపెండు) యిచ్చుటకు అధ్యక్షులు అంగీకరించారు.

ప్రస్తుతము, జిల్లాబోర్డు అసిస్టెంటు ఇంజనీయర్ల కేంజి ఆఫీసర్లకు యిచ్చుచున్న ప్రయాణపు బత్తాను 100 కి 33 1/3% నుండి 50% వరకు 1-10-43 నుండి హెచ్చుగా యివ్వకలెనని తీర్మానించిరి.

బెజవాడ

గవర్నరుపేటలో వెలరోజులు సంపూర్ణ రామాయణము హరికథారూపమున పండిత హరిదాసహంస పాతూరి మగుసూదనరాయి భాగవతార్ గారిచే చెప్పించి సామ్రాజ్య పట్టాభిషేకంరోజున శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను సభజరిపి అందుకేయూరము గండపెండేరము బంగారుపతకము మధుసూదనరాయి భాగవతార్ గారికి బహూమతి చేయబడెను.

గవర్నరుపేటలో సుబ్బయాచార్యులుగారి శతజయంతిసభలు జరిపిరి. విన్నకోట వెంకటరత్నశర్మగారు అధ్యక్షత వహించిరి. పులిపాక వెంకటనరశింహారావుగారు శిష్టుకొంపొట్లుగారు డి. కృష్ణయ్యగారు సీరా రాములు శరా వెంకట చిన శివశంకరరావుగారు మొదలగువారు వుపన్యాసములు ఇచ్చిరి.

రాజాం

స్థానిక యూనియన్ పంచాయితీబోర్డు అధికారులు తగిన కారణంలేకనే జరీమానాలు విధించినారను కారణముచే నాలుగుదినములనుండి పాకీపనివారలు పాల్గొనుచున్న సమ్మె అధికారులకు తమకు రాజీపడుటకు చేసేటితో ముగించిరి.

యీ మధ్యను శ్రీ పాలకొండ తహశీలుదారువారు ఇండియారక్షణ చట్టంక్రింద పట్టుకొని తమకు వప్పజెప్పిన 60 బస్తాల ధాన్యం విషయంలో స్థానిక పోలీసువారు కేసు దాఖలుచేయుచున్నారని తెలియుచున్నది.

యిచ్చటకు 6 మైళ్లదూరంలో నున్న పారంపేటు, పురకూరు, అరసాడగ్రామములలో యీ మధ్యను వుద్భవించిన కలరా వ్యాధిగా తగ్గిపోయినటుల అధికారవర్గాలు తెలియుచున్నది. మొత్తం 26 కేసులకు 19 మంది మరణించిరి. యీ చుట్టుప్రక్కల గుర్రాచికూడ చాలరకము తగ్గినటుల తెలియుచున్నది.

మదనపల్లి

ఫిబ్రవరి 12: థియసాఫికల్ కళాశాల వార్షికవత్సరోత్సవపోటీ పరీక్ష 12వ తేదీ కళాశాల యూనియన్ ఆధ్వర్యాన ఆంగ్ల భాషయందు జరుపబడెను. యస్. కృష్ణమూర్తిరావు, గోఖలేగార్లు, జాన్ జేగ్, కె. యస్. కృష్ణమాచారిగార్లు బహుమతులపడసినారు.

థియసాఫికల్ హైస్కూలులో సంస్కృతపండితుడుగ పనిచేసి ఇటీవల మరణించిన శ్రీ విద్వచ్ఛిరోమణి టి. సీతారామశాస్త్రిగారి వృద్ధికి సంతాపమును తెల్పుచు మిష్టర్ టిడెనం జరిగిన కళాశాల హైస్కూలు ఉపాధ్యాయసంఘపు వార్షికసమావేశంలో తీర్మానము ఆమోదించబడెను. శ్రీ సి. యస్. త్రిలోకనాథగారధ్యక్షత వహించిరి.

యుద్ధానంతరం కౌశ్యరంగాలలో స్త్రీలు అగ్రస్థానాన్ని అలంకరించగలరని ఆనందము శ్రీ సి. యస్. త్రిలోకనాథం. ఏ. గారు కళాశాల కల్చరల్ అసోసియేషన్ తరఫున జరిగిన కళాశాల విద్యార్థినీ విద్యార్థుల సమావేశంలో ఉపన్యసించిరి.

మదనపల్లి పంచాయితీబోర్డుకు ఎక్సిక్యూటివ్ ఆఫీసరుగ శ్రీ జేలాలయ్యగారు వచ్చి కార్యాలు చేపట్టుకొన్నారు.

చీరాల విలేఖరుల ఆందోళన

అఖిలభారత పత్రికాసంపాదకుల స్థాయిసంఘసభలో ఆంధ్రులకు ప్రాతినిధ్యము

చీరాల, ఫిబ్రవరి 12:—

శ్రీయుత ఆర్. డి. నాథం పంతులు గారి అధ్యక్షతను చీరాల పత్రికారచయితలసభ జరుపబడినది. అఖిలభారతపత్రికా సంపాదకుల స్థాయింగుకమిటీలో ఆంధ్రులకు ప్రాతినిధ్యము లేకుండా చేసినందుకు వగచుచూ వెంటనే తెలుగుపత్రికల తరఫున ఆంధ్రపత్రికా సంపాదకులగు శ్రీయుత యస్. శంభుప్రసాద్ పంతులుగారిని ఏర్పాటు చేయునని అఖిలభారతపత్రికా సంపాదక మహాసభా అధ్యక్షుని కోరుచూ తీర్మానించిరి. ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము, ప్రత్యేకరేడియో ఏర్పాటుచేయమని తదధికారులను కోరుచూ, శ్రీయుత ఆర్. యస్. పండిట్ గారి మరణమునకు విచారించుచూ, విజయలక్ష్మిపండిట్ గారికి తమ సానుభూతిని వెల్లడించుచూ, బెంగాలు క్షామనిధి ఏర్పాటుచేసి క్షుధార్తులకు సహాయము చేసిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంస్థనొనియాడుచూ, పత్రికారచనకు ఎక్కువ బోధమిచ్చిన హిందూపత్రికాయజమాని సేవను కొనియాడుచూ, పత్రికావిలేఖరుల స్థితిని అభివృద్ధిపరచుటకు సూచనలు చేయుటకు ఒక ఉపసంఘమును ఏర్పాటుచేసిన శ్రీయుత ఎస్. ఏ. బ్రెల్వీగారికి ధన్యవాదము లర్పించుచూ తీర్మానించిరి.

గంజాం జర్నలిస్టుల సంఘం

బరంపురం, ఫిబ్రవరి 11:—

"గంజాం జర్నలిస్టు ఎసోసియేషన్" అనే పేరున ఒకసంఘం యిక్కడ స్థాపితమయింది. సంఘానికి అధ్యక్షులు శ్రీ ఎం.వి. రమణారావుగారు, కార్యదర్శి శ్రీ యు.వి. రామారావుగారు.

గుంటూరు పురపాలకసంఘం సమావేశము

గుంటూరు, ఫిబ్రవరి 11:—

నిన్నసాయంకాలము గుంటూరు పురపాలకసంఘపు అత్యవసర సమావేశము శ్రీ రా. బ. జెల్లాకుల జాలయ్యగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. సమావేశమునకు హెల్తు ఆఫీసరుమాత్రం హాజరైరి.

డా॥ రాచపుడి సుబ్బరావు (సభ్యులు) పురపాలకసంఘపు సమావేశమునకు, సభ్యులుకాకుండ యితరులను ఏలరానిచ్చుటలేదో అధ్యక్షులను ప్రశ్నించారు- శ్రీ జాలయ్యగారు ఈ దినము కమిషనరుగారినిగూర్చి చర్చించు విషయము లుండుటచేత వారి మర్యాదకు భంగమవునని నుడివిరి. ఏ పురప్రముఖుడు కాని రావలెనన్న అధ్యక్షుల వారికి తెలియజేసిన వారికి సమావేశమునకు వచ్చుటకు అనుమతి యివ్వబడునని తెలియజేసారు.

తర్వాత సభ్యులు కమిషనరుగారు 21-1-44 వ తేదీ పురపాలకసంఘపు తీర్మానముమీద ప్రభుత్వమునకు పంపిన నివేదిక చదివారు. ఛేర్మన్‌గారి "నోటు" కూడా చదివారు. ఈ రిపోర్టులు చదువుటకు రెండుగంటలకాలమునుపట్టెను. శ్రీయుత పంగులూరి శేషతల్పశాయి బార్ అట్‌లా (సభ్యులు) గారు కమిషనరుగారి జవాబు చాల అసంతృప్తికరముగా నున్నదనియు, పురపాలకసంఘపు తీర్మానములోనున్న ప్రతి అంశమునకు సరిగా జవాబు యివ్వలేదనియు, ఈ అంశములెవ్వియో విశదీకరించి చెప్పారు.

ఈ విషయములు తీర్మానరూపముగా వ్రాయబడి కమిషనరుకు అందజేయవలెనని ఛేర్మనుగారిని కోరారు.

కమిషనరుగారు ఈ విషయములనుగూర్చి 14-2-44 వ తేదీలోపల పురపాలకసంఘమునకు తమరిపోర్టు హాజరుచేయవలెనని కోరారు.

రాత్రి 9-30 గంటలకు సభ వాయిదా వేయబడెను.

నెల్లూరుజిల్లా హిందూమహాసభ

6 తేదీ ఉదయం పైడిపర్తి జనరల్ బాడి సమావేశమై పైడా సుబ్బరామయ్యశ్రేష్ఠి గారిని అధ్యక్షులుగానూ, రేబాల శంకరరెడ్డి, అన్నదాత ఆదినారాయణయ్యగార్లను ఉపాధ్యక్షులుగానూ, కాళహస్తి రామనాథం, కం. కన్నయ్య, దా. గురునాథంగార్లు కార్యదర్శులుగా, పలిశెట్టి సుబ్బారావుగారు కోశాధికారిగానూ యెన్నుకోబడినారు. కార్యవర్గానికి మరి 19 మంది సభ్యులను కూడ యెన్నుకున్నారు.

నెల్లూరు అప్పన్ బాంకు

6 తేదీ సాయంత్రం ఆనం వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభ్యుల సమావేశంలో సి. వి. నరసింహారావు, ఎ. వంకటప్పయ్య, కె. రామనాథంగార్లు కార్యనిర్వాహకవర్గమునకూ, ఎ. సి. సుబ్బారెడ్డిగారు జిల్లా బ్యాంకుకు ప్రతినిధిగాను ఎన్నుకోబడినారు.

బందరు దేశీయవైద్య సంఘము

డా॥ సి. హెచ్. రామకృష్ణారావుగారి అధ్యక్షతను పై సంఘము 11 వ తేదీన సమావేశమై దేశీయవైద్యులను (ఎల్. ఐ. యం.) ఎల్. యస్. పి. వైద్యులలో సరిసమానముగా చూడవలెనని ప్రభుత్వమువారు 51 సం. జి. ఓ. ను రద్దుపరచవలెనని తీర్మానించిరి.

మీబిడ్డ జబ్బుగానుండి అనారోగ్యపడుచున్నయెడల బి. సి. పి. వాడండి.

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని పరిహరించును.

BENGAL CHEMICAL.
Calcutta :: Bombay.
ఏజంట్లు: ఎస్. టేశాయి గౌండర్ & కో, 41, ఎంరు ఎవి, మద్రాసు.

నాయకత్వము!

జీవామృతము

ఏ విషయంలో గాని నాయకత్వము వహించుటగాని లేక నిలబెట్టుకొనుట గాని సులభముగాదు. బలవర్ధకౌషధములలో పండితజీ. గోపాలదాస్‌జీ తీసుకొనుచున్న జీవామృతము నాయకత్వము వహించియున్నది. ఏలనగ అది పలుసంవత్సరముల పరిశోధన ఫలితముగ తయారుచేయబడినది. శరీరము, మెదడు, నరములు బలహీనపడుటలోను, బలహీనత, జీవకళ క్షీణించుట మొదలగు వాటిని పోగొట్టుటలోను దానికి సాటిలేదు. అది శరీరమున కంతకు బ్రాణప్రతిష్ఠము నిచ్చును.



అయుర్వేదాశ్రమము

79, గోవిందనారాయణస్వామిచెట్టి రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు.
[అంచెలు కెమిస్టులవద్దను దొరకును]

ఆటోదిల్‌బహార్
(రిజిస్టర్డు)
మనోహరమైన యీ సెంటును యెప్పుడూ వాడండి

మీ చేతిరుమాలు మీద కొన్నిచుక్కలు వేసుకొంటేనలభై ఎనిమిదిగంటలు తర్వాత కూడా సువాసన స్వయంగానే యుండును. చిన్న చిన్న సీసాలలో పట్టిన వివిధ రకముల పువ్వుల సారమిది.

వెరివాసన వుండదు. మధురంగా, సూక్ష్మంగా నుండును. యిప్పుడే ఒక సీసా కొనుడి దాని పరిమళాన్ని మళ్లీ వదలేరు. వివిధ సైజులలో అమ్మబడును. No. D

ఆంగ్లో ఇండియన్ డ్రగ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.

లక్షకోటి ప్రశ్నలు

ఈ ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన జవాబుమీదనే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుపై పంపుదుము 1/12/- సుందర ఫలితం నెలలోపల రు 2.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

INDIAN - GLUE
For the best quality and most competitive prices please write in English to:-
S. LYAL & SONS.,
25/38. Kirachi Khana, Cawnpore.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

... "సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణ గలవారందరికి అనేకసంవత్సరాల నుండి అత్యంత ప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

3 అణాలకు 10

WILLS'S
SCISSORS CIGARETTES

5/144



యోగ్యతాపత్రాలను బొంబటం మాకు మోంతో సంతోషం. సంవత్సరాల తరబడిగా, మా కంపెనీ స్థాపించిన తరువాత వందలపైగా చూశాం - ప్రశంసాపత్రాలు మాకు వస్తూనే వున్నవి. మేము వాటిని యెంతో జాగ్రత్తగా వుంచుకుంటాం. ఎందుకంటే—మా ఉద్దేశ్యం కేవలం అమ్మకమే కాదు — అమ్మకము చేయడము — స్నేహితులను సంపాదించడం.

భూషణమాషణలకు లెక్క చేయని పంథాలో వారము కాము. గడియారాల పనితనానికి స్థావరమైన స్విజర్లండులో తయారుకాబడ్డ ఉత్తమమైన గడియారాలను యిండియాకు సప్లయి చేయటానికి బద్ధకంకణులమై వున్నాము కాబట్టి అసంఖ్యాకులైన మా కాంతాదారుల నుండి

ఫేవర్ లూబా అండ్ కో., లిమిటెడ్., బొంబాయి అండ్ కలకత్తా.

FAVRE-LEUBA

శ్రీ ఆంధ్రరాష్ట్ర ద్వితీయ పశుప్రదర్శనము

చుండూరు—(తెనాలితాలూకా, గుంటూరు జిల్లా).

రైతు సోదరులారా!

శ్రీ బాలకోటేశ్వరస్వామివారి ఆలయం సమీపమున రాబోవు మహాశివరాత్రి మహోత్సవ సందర్భమున ఫిబ్రవరి 22, 23, 24, 25 తేదీలలో పశుప్రదర్శనము బాటీలు జరుపబడును. వివరములు :

రెండు ఎద్దుల బండి లాగుట:—1-వ రకము కొల్త (4 అ. 10 అం. మొదలు పైన ఉన్నవి. ఒండికొల్త 9అ × 24 అం × 18 అం.) మొదటి బహుమతి బండితోడా, రెండవ బహుమతి గంట, మూడవ బహుమతి పతకము. 2 వ రకము కొల్త 4 అ. 8అం. మొదలు 4—10 లోపలవి. బండికొల్త 9అ × 20అం × 18అం. మొదటిబహుమతి బండితోడా, రెండవ బహుమతి గంట, మూడవ బహుమతి పతకము. 3 వ రకము కొల్త 4అ. 6 అం. మొదలు 4—8 లోపల. బండికొల్త 8అ × 18అం × 17అం. మొదటిబహుమతి తోడా, రెండవ బహుమతి గంట, మూడవ బహుమతి పతకము. 4 వ రకము కొల్త 4అ 6అం లోపల 6అ × 16అం × 16అం. మొదట బహుమతి తోడా, రెండవ బహుమతి గంట, మూడవ బహుమతి పతకము.

యిసుకలో రెండు ఎద్దుల బండిలాగుట:—(1) 4అ 10 అం. మొదలు పైన ఉన్నవి. 30 మానికల యిసుకమూటలు 15 వేయబడును. మొదటిబహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవబహుమతి పతకము. (2) 4అ 8అం మొదలు 4అ 10అం లోపలవి. 30 మానికల యిసుకమూటలు 13 వేయబడును. మొదటిబహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవ బహుమతి పతకము. (3) 4అ 6అం మొదలు 4అ 8అం లోపలవి 30 మానికల యిసుకమూటలు 11 వేయబడును. మొదటిబహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవబహుమతి పతకము. (4) 4అ 6అం లోపలవి. 30 మానికలయిసుకమూటలు 9 వేయబడును. మొదటిబహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవ బహుమతి పతకము.

ఒంటి ఎద్దు యిసుకలో బండిలాగుట

1 వ సైజు 4అ 10 అం మొదలు పైన ఉన్నవి. 30 మానికల యిసుకమూటలు 15 వేయబడును. మొదటి బహుమతి తోడా, రెండవ బహుమతి గంట, మూడవ బహుమతి పతకము.

2 వ సైజు 4-8 మొదలు 4-10 లోపలవి. 30 మానికల యిసుకమూటలు 13 వేయబడును. మొదటిబహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవబహుమతి పతకము.

3 వ సైజు 4-6 మొదలు 4-8 లోపలవి. 30 మానికలు యిసుకమూటలు 11 వేయబడును. మొదటిబహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవబహుమతి పతకము.

4 వ సైజు 4-6 లోపలవి. 30 మానికలయిసుకమూటలు 9 వేయబడును. మొదటి బహుమతి తోడా, రెండవబహుమతి గంట, మూడవబహుమతి పతకము.

అంధము ఎడ్లకు—మొదటిది గంట, రెండవది పతకము, మూడవది మెడలు.
కోడె దూడలకు—మొదటిది గంట, రెండవది పతకము, మూడవది మెడలు.
ఆవులకు అందములో—మొదటిది మెడ్వ, రెండవది పతకము.
పెయ్యదూడలకు—మొదటి బహుమతి మెడ్వ, రెండవది పతకము.
ఆటనుత్రములకు—మొదటిబహుమతి తోడా, రెండవది మెడ్వ, మూడవది పతకము.
భజనసమాజములకు—మొదటి బహుమతి బండికడియము, రెండవది గొలుసు, మూడవది మెడలు.
గొర్రెపోతులకు పోటీలు—మొదటిబహుమతి తోడా, రెండవది మెడ్వ, మూడవది పతకము.
దేశి తోలుపరిశ్రమలకు—మొదటిబహుమతి బండికత్తి, రెండవది పతకము.
చేతి నూలుపరిశ్రమలకు—మొదటి బహుమతి బండిఆకె, రెండవది పతకము.

పశుప్రదర్శనము చూచుటకు టిక్కెట్లు లేవు.

ఎన్లకు రుసుము:—ఎద్దు 1-కి రు 2-0-0, కోడె రు. 2-0-0, ఆవు రు 1-8-0, పెయ్య రు. 1-0-0, ఆటనుత్రములకు రు. 3-0-0, గొర్రెపోతులకు రు. 1-0-0, చేతి పరిశ్రమలకు రు. 1-0-0, భజనసమాజములకు రు. 5-0-0.

షరా:—ఫిబ్రవరి 22 తేదీన ఉదయం 11 గంటలలోపల హాలులోనికి దావళయును. తరువాత చేర్చబడవు. ఈ రుసుము 2 గంటలలోపల సెక్రటరీగారికి యుమురుట్టి రశీదు పొందవలెను 4 గంటలయింది పందెములు ప్రారంభించబడును. ఈ పందెములనుగురించి ఏవైన మార్పులు అవసరమైనయెడల యీనిగువ వారికి అధికారము గలదు.

చుండూరు శ్రీ బాలకోటేశ్వరస్వామివారి ధర్మకర్తలు:

1. గాదె నాగభూషణరెడ్డిగారు
2. తమ్మా పుట్టారెడ్డిగారు
3. రాఘవరెడ్డిగారు
4. గొర్రెపాటి వెంకటరెడ్డిగారు
5. కార్మూరు శేషిరెడ్డిగారు
6. తిప్పిరెడ్డి అప్పిరెడ్డిగారు
7. మోదుగుల అప్పిరెడ్డిగారు.

ఆహ్వాన సంఘధ్యక్షులు.
గాదె నాగభూషణరెడ్డిగారు, మేనేజింగ్ ట్రస్టీ.

చుండూరు 1—2—44

ఆయుర్వేద పునరుద్ధరణ

వర్తమాన కాలంలో హెచ్చు అవకాశం

ఓషధీప్రస్థాన ప్రారంభోత్సవంలో ప్రముఖవైద్యుల వ్రసంగాలు

నంద్యాల, ఫిబ్రవరి 12:—

ఆంధ్రఆయుర్వేదవైద్యులనిలి ఓషధి ప్రస్థానము సోమవారంనుండి నిన్నటివరకు బళ్లారి హస్తవ్యుల కవిపులతిలక, భాస్కరాచార్య రామచంద్రస్వామిగారి అధ్యక్షతను శ్రీమహానంది, అహోబిలము క్షేత్రములందు జయప్రదముగా జరుపబడెను. ఆంధ్రరాష్ట్రపు అన్ని ప్రాంతముల నుండి దాదాపు 50 మంది ఆయుర్వేదవైద్యులేతెంచి, ఓషధిప్రస్థానమున పాల్గొని, అనుభవపూర్వకమగు సలహాలతో సంశయాస్పదములగు మూలికలను గూర్చి నిశ్చయించిరి. ఆ పరిసరములందలి మూలికలను పరిశోధించిరి.

ప్రారంభోపన్యాసం

డాక్టరు జనార్దనస్వామిగారు ప్రస్థాన ప్రారంభోత్సవము జరుపుచూ, ప్రస్తుతము ఆయుర్వేదము పునరుద్ధరింపబడు సూచనలు గాన్పించుచున్న వనియు, యీ ఓషధి ప్రస్థానమే అందులకు నిదర్శనమనిరి. తెలుగు దేశము వారికి వారెరిగియున్న లికిత్సా పద్ధతులద్వారా అనగా బసవరాజీయు, చింతామణి మున్నగు గ్రంథయోగములద్వారా చికిత్సించుటే వుచితము. కాని చికిత్సాపద్ధతు లన్నియు తారుమారై అశాస్త్రీయ పద్ధతులక్రింద తయారగు విజాతీయమందులే మన కిప్పుడు శరణ్యమగుట మిక్కిలి విచారణీయము. శ్రీ భగవానుడు ఎన్నియో అమూల్య ఉద్భిజ్జములను ప్రసాదించియున్నాడు. ఆరోగ్యపు యొక్క ఉపయోగము, చరిత్ర కనుగొంటిరేని ప్రతి ఓషధి కల్పతరు వనియె తెలియగలదు. ఔషధోపయోగమైన ప్రతిద్రవ్యమును ఖనిజ, వృక్ష, పశువర్గములలో నెద్దానికైనను సంబంధించియుండును. అందులో తరు గుల్మలతా విశేషములు తెలిసి రోగానుగుణముగ లికిత్సచేయుటే ఆర్ష వైద్య సంప్రదాయము.

ఓషధి ప్రస్థానముల సెలకొల్పుటద్వారా వైద్యసోదరు లందరును ఏ కోద్దేశము లో ఒక చోట నకలియుట కును; మూలికలు మున్నగునవి తెలిసినవారు తెలియనివారికి పరిచయము కలిగించుటయు, సందేహము లున్నచో చర్చకుపెట్టి నిర్ధారించుటయు, భిన్నభిన్న ప్రాంతములయందున్న వాటిభేదములు, నామములు గుర్తించుటయు, యీ ఓషధిప్రస్థానములందు జరుపదగుననియు, అనుభవవైద్యులు సమకూడి చేయు ఓషధిప్రస్థాన పరిశీలనల క్రమముగా జరిపి, నామరూపగుణ ప్రభావములను పత్రికలద్వారా దెల్పుచూ, ఆయుర్వేద సంప్రదాయకుల కెల్లరకును వుపకారము చేయవలసినదిగా కోరుచూ ప్రస్థానమును ప్రారంభించిరి.

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షులగు శ్రీయుత భాస్కరాచార్య రామచంద్రస్వామిగారు తమ అధ్యక్షోపన్యాసమున అష్టశేషకళలలో సర్వభూతహితచింతాశాస్త్రము ఆయుర్వేద మనియు, ఐశ్వర్యమనుదలి స్థావరజంగమాదు లన్నియు లికిత్సోపయుక్తములై యున్నందున ఔషధశాస్త్రములోని ఓషధి శబ్దము విశిష్టార్థయుక్తమై యుండవలయు ననియు దెల్పిరి. లికిత్సాశాస్త్రమునకు దవ్యమే ప్రధానమగుక భేషజద్రవ్యము ఓషధి అను నర్థమున గ్రహించినచో మన ఓషధిప్రస్థానము సర్వాంగపుష్టమైన దగు ననిరి. ద్రవ్యమును సంపూర్ణముగా పరిశీలించి తత్వమును తెలుసుకొనవలసినదిగా కోరిరి. స్థావర, జంగమములు, వాటి వివిధ వుపయోగములు, ద్రవ్యములు, స్వాద్వమ్లాది షడ్రసములు మున్నగు వాటినిగూర్చి విశదపర్చిరి.

హరిసర్వోత్తమరావుగారు

అనంతరము శ్రీయుత గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు వుపన్యసించుచూ ఓషధిప్రస్థానముల ఆవశ్యకత, ఆయుర్వేద శాస్త్రమున శాస్త్రోక్తపరిశోధనలు జరిపి అభివృద్ధి గావింపవలసినదిగా కోరిరి. పరిశోధనవిద్య, గ్రంథాలయములు, ఓషధి ప్రస్థానములు, వైద్యవిద్యాశాలల ద్వారా ఆయుర్వేద వైద్యశాస్త్రము పెంపొందింప దగునని యు, ప్రజాహిత జీవితముతోను, సంస్థలతోను, ఆయుర్వేద వైద్యులు సంబంధము ఎక్కువగా వించుకొనవలసి దనియు, పరిశోధనపరిశ్రమల మూలమున విజ్ఞానాభివృద్ధిచేసి, పాశ్చాత్య, ఆయుర్వేదవైద్య సమన్వయము ఎల్లరకును వుపయోగపడునట్లుగా జేయవలసనియు, ఆయుర్వేద వైద్యులు, తమవద్దగల మూలికలను వుత్పత్తి చేయుటకు బూనవలసిన దనియు, పత్రికా ప్రకటనలచే తమ పరిశోధనల ఫలితములను ఎల్లరు దెలియునట్లుగా జేయుదనియు కోరిరి. కాంగ్రెసు మంత్రి దగ్గుమాటి కాలఘన రావుగారు ఆయుర్వేద వైద్యమునకు గావించిన అపకారమును దెల్పి, అద్దానిని నిరసించిరి.

శ్రీయుత వేదాల తిరుమల వెంకట రామానుజస్వామి, కైవల్యశాస్త్రి, పెనుగొండ సుబ్బరాయశాస్త్రి, ముక్కామల వెంకటశాస్త్రిగార్లును, యితరులును ఆయుర్వేద ప్రాశస్త్యమును గూర్చి వుపన్యసించిరి.

దేశీయ వైద్యసభ

బెజవాడరమాపేశివిలు

బెజవాడ, ఫిబ్రవరి 12:—

పదమూడవ యల్. ఐ. యం. డాక్టర్ల కాన్ఫరెన్సు బెజవాడలో మునిసిపల్ హైస్కూలునందు డాక్టరు వి. టి. జగదీశ్వరన్ గారి అధ్యక్షతను జరిగెను. గవర్నమెంటు ఇండియన్ మెడిసిన్ కాలేజి కిర్తైర్డు ప్రిన్సిపాల్ వైద్యరత్న కెప్టెన్ బి. శ్రీనివాసమూర్తిగారు పతాకోత్సవము జరిపిరి. డాక్టరు వై. సూర్యనారాయణగారు సభ్యులకు ఆహ్వానము వొసంగిరి. దుంమూరి వెంకటరెడ్డిగారు సభా ప్రారంభమును జరుపుచూ దేశములో ఆయుర్వేదము చాలా ముఖ్యమైనదనియు, బీదలకు భాగ్యవంతులకు అందుబాటులో వున్నదనియు, ఇప్పుడు చాలమంది ఇంగ్లీషు వైద్యవ్యామోహములో పడి ఇంజక్షను కావలెనంటూ వున్నారనియు, అందరికి అందుబాటులో వుండేటట్లు మీరందరు సమావేశమై కొన్ని కొన్ని మందులు ఆఖరికి పన్నెండుమందులయినా తయారు చేసి అందరికి గృహవైద్యముగా వుపయోగించుకొనుటకు స్వల్పఖర్చులో దొరుకునట్లు చేయవలెను. ఇప్పుడు టించర్సు మొదలయినవి చాలా ప్రియమైనవి. వాటి బదులుగా టించరైడను టించర్ బెంజానిక్ మొదలగునవి మీరు తయారుచేయుట కనిపెట్టవలెను. ఈ రోజులలో మలేరియా వ్యాధులు ప్రబలముగా నున్నవి. వాటికి క్వినైన్ దొరకుటలేదు. దానికి బదులుగా అందరికి అందుబాటులో వుండు మందు మీరు కనిపెట్టవలెను. ఇటువంటివన్నీ చేసినప్పుడే ఈ విద్యావిధానమునకు గౌరవము, పలుకుబడి వృద్ధికాగలదు. కనుక వీరు ఇవి చేయుటకు నేటినుండే ప్రారంభించవలెనని కోరిరి. తరువాత అధ్యక్షులవారు వారి వుపన్యాసము చదివిరి. (అధ్యక్షుని వుపన్యాసం ఆహ్వానసంఘ అధ్యక్షుల వుపన్యాసము ఇదివరకే ప్రచురించబడెను.)

ఎగ్జిబిషను

ఈ కాన్ఫరెన్సుకు సంబంధించిన ఓషధులు, తయారైన మందుల పొడులు హైస్కూలు మేడమీద ఏర్పాటుచేసిరి. చాలా భాగం పచ్చిమూలికలే తెచ్చి ప్రదర్శనమునకు అందముగా అమర్చిరి. ఈ ఎగ్జిబిషను ప్రారంభోత్సవము డాక్టరు సి. ద్వారకానాథుగారు గా బి. చు చూ ఈ మూలికల ప్రాముఖ్యమును గురించి విపులముగా ముచ్చటించిరి.

సస్యాభివృద్ధి స్కీములు

తూ. గోదావరిలో రూ 37,000ఖర్చు

మదరాసు, ఫిబ్రవరి 12:—

ప్రభుత్వంవారు సస్యాభివృద్ధి కార్యక్రమం అనుసరించి, యీ దనువ ఇరిగేషను స్కీములను మంజూరు చేసిరి:—

(1) తూ. గోదావరిజిల్లాలో రాజోలు తాలూకాలో కొత్తపేట, కేదపాలెం, ఖండ్రిక, వనపత్తి, బిల్లకర్రు గ్రామాలందు మెరకభూములకు సాగునీటికర్యము లూపందుటకై రూ 37,000 ఖర్చుతో స్కీము.

(2) తంజావూరు జిల్లాలో షియాలీ తాలూకాయందు క్రొత్త కాల్వకు రూ 17,010.

మదరాసు రేడియో

17-2-1944 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30 సు. 1.0 సి. వి. ధనలక్ష్మి (ఫిదేలు) మ. 1.40 రికార్డులు 2-10 జి. యస్. విజయరావు 3.0 రికార్డులు. సా. 5.30 జి. యస్. విజయరావు 7.0; 8.0 సరస్వతిస్ట్రోక్సు ఆర్కెస్ట్రా. 8.30 గోష్టిగానం: 8.45; రా. 10.0 యం. నీలకంఠ అయ్యరు.

మదరాసు 2. ఉ. 7.40; సు. 2-5 తెలుగు లోదార్లలు సా. 6.40 మాంబలాం (తెలుగు నాటకం) 7.0 యుద్ధవిమర్శ. 7.10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 15:—

వేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎర్రు కోస్తా గిద్దంగుడు) క్రొత్తరకము మెషినవప్పరు. డిటో ఆఫీసురకం 71-10-0 టు 73-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎర్రుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 173-0-0 కొబ్బరినూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-4-9; కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0, 150-0-0; కొండోరకం కొరదాచేరి 95-0-0, 105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎర్రుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 205-0-0.

పత్తికాయ: కాస్పూరు 48-3-3, 49-8-3.

బంగారు, వెండి: పవరను 1-కి (బోరు దర) రు.49-3-0; నవరను 1 కి (పల్లరదర) 49-4-0; పెట్లా బంగారు తులం 71-5-0; గోల్డు మూసాలు 1 కి 70-14-0; పీసువెండి తులము 100 కి (రెడి) 127-0-0; తులంవెండి 1 కి 1-4-6

బొంబాయి ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 15:—

జిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	467-12	466-8
మే	464-4	463-0
జూలై	467-4	465,8
వెండి హాజరు	126-6	127 0
,,సెటిల్మెంటుబదువాయిదా	123-0	124 0
బంగారు హాజరు	71-1	71-1
,,సెటిల్మెంటుబదువాయిదా	71-0	71-0
నవరను	—	49-2

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 14:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి	20.63/20.65;
మే	20.24/20.27;
జూలై	19.82/19.83;
అక్టోబరు	19.46/19.47;
డిశెంబరు	19.29 19.29;
జనవరి	19.19/19.19
మిడ్లింగ్ హాజరు	—
మార్చి (గరిష్టధర)	—
(కనిష్టధర)	—

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.55
శుక్రవారం ,,	20.66
నేటి ముగింపు వెల	20.65
శుక్రవారం ,,	20.55

సవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తి రమణవిలాసిని యుక్తమైనదిగా దీర్ఘకాలము వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు. ఏలూరు:—రాజన్ మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:—జాంబో ట్రేడింగ్ కంపెనీ. తాడేపల్లిగూడెం:—నేషన్ మెడికల్ స్టోర్సు, పానకాలరావు. బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రోలుబజారు. తిరుపతి:—తిరుపతి మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్డు. ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

'శ్రీ గణపతిస్' జ్వరహరి

చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) పట్టువిడుపుగల సర్వజ్వరములకు, రెండు, మూడు డోసులకే పిడుర్చు ఔషధరాజము వెల: 1 ఔన్సు సీసా 1-కి రు. 1/-. వి. పి. ఛార్జీలు ప్రత్యేకము. ప్రతిపూరికి ఏడాంట్లు కావలెను. వివరములకు నిడే వ్రాయుడు.

డాక్టరు పూట్ల పాపయ్య,
శ్రీ గణపతి ఔషధాలయ,
చేబ్రోలు, గుంటూరుజిల్లా. బ్రాంచ్: చీరాల



స్వదేశీ ఆయిల్ మిల్స్, కోవిలపట్టి. (Reduced బాడాల బొంబాయి 15. సేల్స్‌డిపో: 21, బీరోస్ట్రీట్, మదరాసు

పూర్ణ గ్యారంటీ చికిత్స
బెల్ రెడ్డి అండ్ కో.,
గోపాలపురం. పో॥ గోదావరి.

ఫ్యాక్టరి - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — రిజిస్టర్డు

నెం. 61228 రు — నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 — చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-4 — **రాయల్ స్టార్ వజ్రములు** — చేసరిసైజు కమలం 1-కి రు. 1

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

మీరు దీన్ని చదవాలి! — ముఖ్యమైన ప్రకటన!

ఇది లక్షలాదిప్రజలకు సహాయపడుతుంది

పాఠకులారా,

నేను డాక్టరునుకాను. ఆయుర్వేదవైద్యుణ్ణికాను. సామాన్య మనిషిని. దురదృష్టవశాత్తు స్వయంకృతాపరాధాలకు బలినైనాను. అమితమైన నా చెడుచేష్టలవల్ల, నాకు యింద్రియస్థలనము, నరములబలహీనత యేర్పడ్డది. నానాటికి కృశించిపోయాను. గుండెదడ హెచ్చాయింది. ఎప్పుడూ తలదిమ్ముగా వుండేది. ఇంరయింధుకు. మరణం మేలని పించింది. నా విచారానికి కారణ మేమిటని స్నేహితులు అడిగేవారుకాని చెప్పటానికి కోరు రాలేదు. రహస్యంగా అనేకవేలమంది డాక్టర్లు, హకీములు వారి చికిత్సలనుకించి గొప్పగా చెప్పుకునే వైద్యులందరిని చూచాను. నేను వాళ్లమందులను సేవించాను. ఏమి లాభం లేకపోయింది. ఉద్యోగగరీత్యా నా అదృష్టం మంచిదై పెసావరుకుపోవడం తటస్థించింది. అచట ఒక మహాత్ముడు (సన్యాసి) యెదురుపడ్డాడు. నా దీనస్థితికి కారణం అడిగాడు. ఏమి దాచకుండ వున్నదివున్నట్లు చెప్పాను. చివరకు ఆత్మహత్య చేసుకుందామన్న ఆలోచనగూడ ఆయనకు తెలియపరిచాను. ఆమహాత్ముడు నామీద కనికరం కలిగి రెండుప్రక్రియలు చెప్పాడు. ఒకటి లోపలికి పుచ్చుకోటానికి రెండవది పైపూతకు ఆయన సలహాప్రకారం కావలసిన మూలికలు, మందులు అన్ని సంపాదించి ఆయనయెదుటనే మందులను తయారుచేశాను. ఇక సేవించడం మొదలుపెట్టాను. అయ్యలారా! దేవుని మీద ప్రమాణంచేసి చెపుతున్నాను. 7-వ రోజున పునర్‌యౌవనలక్షణాలు నాలో కనిపించడం మొదలుపెట్టినవి. ఇంక కొన్ని మోతాదులు సేవించిన తరువాత నా నిగ్రహశక్తి తగ్గిపోయినప్పటికీ, సన్యాసి చెప్పినమోస్తరుగా 21 రోజులు పూర్తిగా మందు సేవింపక తప్పందికాదు. రోజు 4 శేర్ల పాలను సునాయాసంగా హరాయించుకోగలను. నాకళ్లలో కూతినజ్యోతి ఆవిర్భవించింది. చెక్కిళ్లు సలాభిరంగులోనికి దిగినవి. పోయిన ధాతుపుష్టి జీవనశక్తి తిరిగి శరీరంలో ఆవిర్భవించినవి. మాయింటికి వచ్చినతరువాత యీమందును యింకా కొంతమందికి వాడి చూచాను. అద్భుతంగా పనిచేసింది. నా స్నేహితుల సలహా మీదను, నామోస్తరుగా అవస్థపడ్డ ప్రజలకు వుపకారంగా వుంటుందనే వుద్దేశంతోను దీనిని ప్రకటిస్తున్నాను, ఎంతోడబ్బు ఖర్చుపెట్టుకొని, యేమాత్రం ఫలితంపొందనివాళ్లు దీన్ని వాడితే తప్పక బాగుపడతారు. దీనికి ఖర్చుగూడ విశేషంకాదు. దీనిఖరీదు మందు దినుసులకు, ప్రకటనఖర్చులకు సరిపోతుంది.

విదేశాలవారు డబ్బు ముందుగా పంపాలి.

పునర్‌యౌవనమాత్రలు 21 రోజులకు రు. 4—0—0
పైపూతకు తైలము 21 రోజులకు రు. 4—8—0

కేవలం జన్మనల్ల కలిగిందిగాక, మధ్య వచ్చిన సమస్తమైన నరాల బలహీనతకు యీమందు పనిచేస్తుంది.

ఈమందులో కష్ట యేమాత్రం లేదు. కాబట్టి యేయిరువురోనైనా పిన్నలు అందరూ వాడవచ్చు. (నూనె చర్మముమీద పాక్కుదు)

ప్రశంసాపత్రాలు

పాఠకులకు చూపదగినన్న వేలకొలది ప్రశంసాపత్రాలలో కొన్ని యిచట చూపబడినవి.

(1) డాక్టర్ కేవియర్ తురుపాటి కెంధలంగి:—"ఈమందు నా రోగులకు బాగా పనిచేసింది. పుంస్త్వహీనతకు, అకాలవృద్ధాప్యానికి, బలహీనతకు యెంతో వయస్సుగల వారికిగూడ తప్పక గుణమిస్తుంది." 10—8—43.

(2) డాక్టర్ బి. సాంబమూర్తి, ఎల్. ఎం. పి. (రిజిస్టర్డు) బెజవాడ 14—5—43:—ఇంద్రియస్థలనము మొదలైన న్యూనతలు గలవారికి యీమందు బాగానాను. దివ్యంగా గుణం యిచ్చింది.

(3) డాక్టర్ ఎ. మణ్యంగంపిళ్లై నజరెత్ 4—7—43:—"ఈమందులు అమోఘంగా పనిచేసినవి."

(4) హకీం, వైద్, పండిట్ ఏ. డి. శర్మ, బిరాట్ మరీఖ్:—యౌవనోద్రేకం వల్ల ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారికి కిది వరప్రసాదం. దీనితో సమానమైనది ప్రపంచంలో లేదు. దాన్ని యేయిరువురోనైనా వాడవచ్చును.

(5) మేనేజరు, మైమాగజీన్, మద్రాసు:—బాటాలలో దరుల్ షాఫా గోలియన్ ఆఫీసు చూచాను. మానవశ్రేయస్సుకోసం యీసంస్థ చేస్తున్న పనికి చాల సంతోషించాను. వెయ్యికిపైగావున్న ప్రశంసాపత్రాలను నేను చూచాను.

సమస్తమైన సుఖవ్యాధులకు వజ్రాయుధము

గ్యారంటీ చికిత్స:—ఈమందు పని చేయకపోతే, ఆవిధంగా ప్రమాణం మీద తెలిపినవారికి ఖరీదు పూర్తిగా వాపసుచేస్తాం. అనేకవేలమంది డాక్టర్లచే యిది సిఫారసు చేయబడింది.

ముఖ్యమైన నోటీసు:—నరాల బలహీనత గలవారికి మాత్రమే యీమందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖవ్యాధులకు మంచి గుణమిస్తుంది. అతి శుద్ధమైన ఈమందు కాన్ని పట్టిస్తుంది.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు,

The Manager,
DAR-UL-SHAFA-GOLIAN (Regd.) (A. P. M.)
BATALA, DIST. GURDASPUR, PUNJAB.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.